ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా, నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

# vaartha sandhya వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక — నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 131 మంగళవారం 28 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 131 Tuesday 28 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# 'కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు కొత్త పార్టీ సంగతి తర్వాత'

- తెలంగాణ రాష్ట్ర సేనపై స్పందించిన సీఎం
- 'కొత్త పార్టీ సంగతి తరువాత ఉన్న పార్టీ ఉంటుందా ఊడుతుందా
- బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది భవిష్యత్ లేదు
- ఉద్యమం అప్పుడు ఎలా మాట్లాడినా సహించారు'
- చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 27 :**

కవిత కొత్త పార్టీ తెలంగాణ రాష్ట్ర సేన ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొత్త పార్టీ సంగతి తరువాత, ముందు ఉన్న పార్టీ (బీఆర్ఎస్) ఉంటుందా? ఊడుతుందా? కేసీఆర్ పార్టీకే మనుగడ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానేందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే తమకు మంచిదన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మర మనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. వివక్ష లేని పాలన కాంగ్రెస్‌దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు.కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కవిత మాటలకు సమాధానం చెప్పాలని - మిగతా 2 లో





# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- బీజేపీ తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శ
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందన్న టీపీసీసీ చీఫ్
- వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు రిపీట్ కావాలని ఆకాంక్ష

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం





- ప్రమాణం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- కోదండరాం, అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ముస్లింల ఓట్ల కోసం తనకు మంత్రి పదవి ఇచ్చారనే వాదనలో వాస్తవం లేదన్న అజారుద్దీన్





# బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఆమోదం

- బీజేపీలో చేరిన ఏడుగురు ఆప్ రాజ్యసభ సభ్యులు
- బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విలీనం
- ఈ విలీనాన్ని రాజ్యసభ చైర్మన్ ఆమోదించారన్న కిరణ్ రిజిజు

# అకోలాలో దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత

- 46.9 డిగ్రీలు నమోదు
- నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు
- దేశంలోని అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచన






# మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం



- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి తాను బెంగాల్ వస్తానన్న మోదీ
- దేశ ప్రజలే తన కుటుంబమని వెల్లడి
- టీఎంసీ హయాంలో నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శలు

**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 27 :**

మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి తాను తిరిగి బెంగాల్ వస్తానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో నేడు బారక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన చివరి ర్యాలీలో మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వస్తుందనే ఉత్సాహంతో తాను ఢిల్లీకి వెళుతున్నానని అన్నారు.తాను - మిగతా 2 లో





# 144 ఏళ్ల క్రితం కేదార్‌నాథ్

- అరుదైన ఫొటో పంచుకున్న ఆనంద్ మహీంద్రా
- కేదార్‌నాథ్ 1882 నాటి అరుదైన ఫొటోను పంచుకున్న ఆనంద్ మహీంద్రా
- నాటి యాత్రకు రోడ్లు, రైళ్లు, హెలికాప్టర్లు లేవని గుర్తుచేసిన పారిశ్రామికవేత్త
- అప్పట్లో యాత్రకు సమయం, సహనం, విశ్వాసం ముఖ్యమని వ్యాఖ్య
- ప్రయాణాన్ని ఆస్వాదించే తత్వాన్ని కాపాడుకోవాలని సూచన
- ప్రస్తుత యాత్ర ప్రారంభమైన వేళ పాత జ్ఞాపకాలను గుర్తుచేసిన వైనం





# పద్మశ్రీ అవార్డులు-2027 నామినేషన్లకు తుది గడువు

- పద్మ అవార్డులు 2027 నామినేషన్లకు జూలై 31 తుది గడువుగా నిర్ణయం
- సామాన్యులు సైతం స్వయంగా నామినేట్ చేసుకునే అవకాశం
- మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచన





# పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీఎం
- సమస్య పరిష్కారానికి ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని వెల్లడి
- ప్రతి మూడు గంటలకు నివేదిక ఇవ్వాలని ఆదేశం





- విశాఖలో అట్టహాసంగా ఏయూ శతాబ్ది ఉత్సవాలు
- ప్రముఖులతో వెలిగిపోయిన వేదిక
- ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి.. హాజరైన సీఎం చంద్రబాబు
- పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, గవర్నర్లు, ప్రజాప్రతినిధుల హాజరు
- వేడుకల్లో పాల్గొన్న క్రికెట్ దిగ్గజం సచిన్, ఏయూ పూర్వ విద్యార్థి, సినీ దర్శకుడు త్రివిక్రమ్
- 25 వేల మందికి పైగా విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో నిండిన ప్రాంగణం

**వార్త సంధ్య, విశాఖపట్నం , ఏప్రిల్ 27 :**

శత వసంతాల చారిత్రక ప్రస్థానానికి గుర్తుగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం విశాఖపట్నంలో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దేశానికి ఎందరో మేధావులను, రాజకీయ ప్రముఖులను, ఉన్నతాధికారులను అందించిన ఈ సరస్వతీ నిలయం వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వేదికైంది. విద్యార్థులు, పూర్వ విద్యార్థుల కేరింతలతో ప్రాంగణం - మిగతా 2 లో

# రాబోయే వందేళ్లలో ఏయూ చరిత్ర సృష్టిస్తుంది

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వందేళ్ల వేడుక రోజు చెబుతున్నానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏయూ శతాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమం
- సీఎం చంద్రబాబు ఉత్తేజపూరిత ప్రసంగం
- యూనివర్సిటీ అభివృద్ధికి రూ.112 కోట్ల విలువైన 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఆవిష్కరణలు, స్టార్టప్‌లతో పారిశ్రామిక రంగానికి ఏయూ అనుసంధానం కావాలని పిలుపు
- గత వైభవాన్ని స్మరిస్తూనే భవిష్యత్‌కు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**వార్త సంధ్య, విశాఖపట్నం , ఏప్రిల్ 27 ::**

"వంద సంవత్సరాల వేడుక రోజు చెబుతున్నా, రాబోయే వంద సంవత్సరాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) మరో సరికొత్త చరిత్రను సృష్టిస్తుంది... ప్రపంచంలోనే ఓ ఉత్తమ బ్రాండ్‌గా నిలుస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థుల ఉత్సాహాన్ని చూస్తుంటే వారి ఆనందం ఆకాశాన్ని తాకుతోందని అభినందించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వందేళ్ల ఏయూ పండుగ ఒక చారిత్రక ఘట్టమైతే, ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయడం మరో చరిత్ర అని అన్నారు. గూగుల్ కంటే ముందే ఏయూ తన ఖ్యాతితో ప్రపంచాన్ని విశాఖతో అనుసంధానం చేసిందని, వివిధ దేశాల విద్యార్థులు- మిగతా 2 లో

# సంపాదకీయం

## ‘చీపురు’వదిలేసిన చద్దా



అరవింద్ కేజ్రీవాల్ అనుమానించినట్టే జరిగింది. రాఘవ్ చద్దా తమ మనిషి కాదని, మా పార్టీలో ఉంటూ బీజేపీ పక్షాన పనిచేస్తున్నాడని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొంతకాలంగా చేస్తున్న విమర్శలు శుక్రవారం నాటి పరిణామాలు గమని ంచినవారికి నిజమేనని అనిపించివుంటాయి. బీజేపీతో చేతులు కలుపుతున్నారంటూ రాఘవ్‌చద్దాని రాజ్యసభలో పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన కేజ్రీవాల్ ఏకంగా ఏడుగురి తిరుగుబాటును ఊహించగలిగారో లేదో మరి. చద్దాతో పాటు బీజేపీలో చేరిన రాజ్యసభ ఎంపీల్లో అశోక్ మిట్టల్ ఉండటం మరింత పెద్ద దెబ్బ. ఇరవైరోజుల క్రితం చద్దా హోదాని స్వీకరించిన వ్యక్తి కూడా తిరుగుబాటుదారుల్లో ఒకరు కావడం విశేషం. రాజ్యసభలో మూడింట రెండువంతులమంది సభ్యులను ఎత్తుకుపోయినందుకు భారతీయ జనతాపార్టీని ‘ఆపరేషన్ కమల్’ అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నిందిస్తోంది. ఇంతకాలం తప్పుడు పార్టీలో ఉన్న చక్కనిమనిషి తానని చద్దా చెప్పుకుంటున్నారు. పదిహేనేళ్ళపాటు ఆప్‌కోసం చెమటానెత్తురూ చిందించి దానిని పెంచిపెద్దచేశానని, తనబోటివారిని వెళ్లగొట్టడమే పనిగా పెట్టుకున్న కేజ్రీవాల్ కేవలం తన స్వార్థంకోసమే పార్టీ నడుపుతున్నారు తప్ప, ప్రజలకోసమూ దేశం కోసం కాదని చద్దా విమర్శిస్తున్నారు. ఆవిర్భావం నాటి ఆదర్శాలు, లక్ష్యాలు వదిలేసి వ్యక్తి ప్రయోజనాలకోసం నడుస్తున్న పార్టీలో ఉండటం కంటే పెద్ద శిక్ష ఏదీ లేదంటున్నాడు ఆయన. రాజ్యసభలో తన హోదాని తొలగించినప్పుడు చద్దా తన గురించి తాను చాలా చెప్పుకున్నారు. అనేక ప్రజాసమస్యలను సభలో ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారం కోసం కృషిచేశానన్నారు. కానీ, ఇప్పుడు ఆప్ అధిష్ఠానం తన గొంతునొక్కేసి ఇంతకాలమూ తనను నోరువిప్పనివ్వలేదని అంటున్నారు. ఇకపైన, సభలో సమధికోత్సాహంతో, అంకితభావంతో ప్రజల పక్షాన పోరాడతానని హామీ ఇస్తున్నారు. కరడుగట్టిన బీజేపీ వ్యతిరేక పార్టీలో ఉండగా ప్రజల గురించి మాట్లాడలేకపోయానంటున్న వ్యక్తి ఇప్పుడు నేరుగా అధికారపక్షంలో చేరిన తరువాత ఏదో చేస్తానంటున్నారు. బీజేపీలో ఇలా చేరగానే ఆ పార్టీ అద్భుతంగా, ఆదర్శవంతంగా చద్దాకు కనిపించడంలో తప్పుపట్టాల్సిందేమీ లేదు. ప్రధాని నరేంద్రమోదీ ధైర్యసాహసాలను కీర్తిస్తూ, ఉగ్రవాదాన్ని అంతం చేయడంలోనూ, దేశాన్ని ఆర్థికంగా ఉన్నతస్థాయిలో నిలబెట్టడంలోనూ ఆయనను మించినవారెవ్వరూ లేరని, గత ప్రధానులెవ్వరూ చేయని సాహసాలు మోదీ చేశారని చద్దా తేల్చేశారు. చద్దా స్థానంలోకి వచ్చి కూర్చున్న పదిరోజులకే మిట్టల్ వ్యాపారాలమీద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ దాడులు చేసింది. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ సహా పంజాబ్, హర్యానాల్లో అనేక రంగాలకు మిట్టల్ వ్యాపార సామ్రాజ్యం విస్తరించివుంది. వచ్చే ఏడాది ఎన్నికలు జరగబోతున్న పంజాబ్‌లో ప్రధాని నరేంద్రమోదీ ఇప్పటినుంచే ఆపరేషన్ మొదలెట్టేశారని ఆప్ అప్పట్లోనే విమర్శించింది. ఈడీ దాడులు జరిగిన పదిరోజుల్లోనే మిట్టల్ కూడా బీజేపీలో చేరిపోయారు. మిట్టల్‌పై దాడులు చద్దా చలువేనని ఆప్ ఆడిపోసుకుంటోంది. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఈ ఫిరాయింపులను తేలికగా తీసిపారేస్తున్నట్టు కనిపిస్తూ, రాష్ట్రరాజకీయాలమీద దాని ప్రభావం పెద్దగా ఉండబోదన్నట్టు ఏదేదో చెబుతున్నారు. కానీ, ఒక్క స్వాతి మలివాల్ మినహా మిగతా ఆరుగురూ పంజాబ్‌కు చెందిన వారే కనుక, ఈ పరిణామం ప్రభావం చిన్నదేమీ కాదు. పంజాబ్‌ను గెలుచుకున్న తరువాత అక్కడ నుంచి పెద్దలసభకు వెళ్ళిన వీరిలో చద్దా, మలివాల్ మాత్రమే పార్టీ ఆవిర్భావంతో సంబంధం ఉన్నవారు. పంజాబ్ రాజకీయాల్లో పేరున్న చద్దా ఒక్కడే బీజేపీలో చేరివున్నా ఆప్‌కు అంత సమస్యవుండేది కాదేమో. కానీ, ఆయన ఏకంగా రాజ్యసభలో పార్టీ ఉనికినే ప్రశ్నార్థకం చేసేశారు. పార్టీ ప్రతిష్ఠ, వ్యక్తిగతంగా కేజ్రీవాల్ పరువు ఈ పరిణామంతో దెబ్బతింటాయి. పదేళ్ళక్రితం యోగేంద్రయాదవ్, ప్రశాంత్ భూషణ్‌తో ఆరంభమైన గెంటివేతలన్నీ మళ్ళీ ప్రస్తావనకు వస్తున్నాయి. ఆప్ వ్యవస్థాపకులను కేజ్రీవాల్ తన నియంతృత్వవైఖరితో దూరం చేసుకుంటున్నారన్న విమర్శలు పెరుగుతాయి. లిక్కర్ కుంభకోణంలో ఆప్‌ను నానాబాధలూ పెట్టి, కేజ్రీవాల్ సహా కీలకమైన నాయకులందరినీ జైళ్ళలోకి నెట్టి, ఢిల్లీని స్వాధీనం చేసుకోవాలన్న కలను బీజేపీ ఎట్టకేలకు నెరవేర్చుకుంది. పంజాబ్‌నుంచి కూడా ఆప్‌ను గెంటివేసే పని ఈ ఫిరాయింపులతో మొదలై, ఎక్కడకు చేరుతుందో చూడాలి.

# రాబోయే వందేళ్లలో ఏయూ చరిత్ర సృష్టిస్తుంది

**మొదటిపేజీ తరువాయి -** ఇక్కడ చదవడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. రాష్ట్ర విభజన తర్వాత మొట్టమొదటి కేబినెట్ సమావేశాన్ని ఏయూలోనే నిర్వహించామని, ఇది ఈ వర్సిటీకున్న ప్రత్యేకతను చాటుతోందని గుర్తుచేశారు. ఏయూ చారిత్రక నేపథ్యాన్ని, దానికి సేవ చేసిన మహానుభావులను చంద్రబాబు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య పోరాటం కంటే ముందే ఏర్పాటైన ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధికి జైపూర్ రాజా విక్రమ దేవ్, గజపతి, పిఠాపురం, బొబ్బిలి రాజవంశీయులు చేసిన కృషిని మర్చిపోలేమని అన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన కట్టమంచి రామలింగారెడ్డి తొలి వీసీగా బలమైన పునాది వేస్తే, రెండో వీసీ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశ రాష్ట్రపతిగా ఎదిగారని గుర్తుచేశారు. వెంకయ్య నాయుడు వంటి ఎందరో రాజకీయ ఉద్దండులను,



పారిశ్రామికవేత్తలను అందించిన ఘనత ఏయూదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.112 కోట్లతో 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. యూనివర్సిటీలు కేవలం డిగ్రీలు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా, సమాజాన్ని ప్రభావితం చేసే ఆవిష్కరణలకు, స్టార్టప్‌లకు వేదిక కావాలని పిలుపునిచ్చారు. నాలెడ్జ్, ఇన్నోవేషన్, స్టార్టప్‌లపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. “పని చేసే బాధ్యత మాది, సహకరించే బాధ్యత మాది, కానీ నిరూపించుకోవాల్సిన బాధ్యత మీదే” అంటూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. బంగారం లాంటి విద్యార్థులు, మంచి ప్రొఫెసర్లు ఉన్నారని, ప్రపంచంలోని జ్ఞానాన్ని ఇక్కడికి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గతం స్ఫూర్తితో భవిష్యత్‌లో ఏయూ మరో అద్భుతమైన చరిత్ర సృష్టిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకుందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

# విశాఖలో అట్టహాసంగా ఏయూ శతాబ్ది ఉత్సవాలు

**మొదటిపేజీ తరువాయి -** అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఒడిశా గవర్నర్ కె. హరిబాబు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి, ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఈ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల ఘనతకు గుర్తుగా ప్రత్యేక పోస్టల్ స్టాంపును ఆవిష్కరించారు. వర్సిటీ అభివృద్ధి పనులను కూడా ఇదే వేదిక నుంచి ప్రారంభించారు. పరిశోధనలకు ఆయువుపట్టుగా, ఎన్నో ఆవిష్కరణలకు వేదికగా నిలిచిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఘన చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల కోసం సుమారు 25 వేల మందికి పైగా ప్రస్తుత, పూర్వ విద్యార్థులు తరలివచ్చారు. వారి కోసం మూడు భారీ జర్మన్ షెడ్లను ఏర్పాటు చేసి, 36 విభాగాలుగా సీటింగ్ ఏర్పాట్లు చేశారు. ప్రధాన వేదికకు ఇరువైపులా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్లు, ఆకర్షణీయమైన




అలంకరణలతో ప్రాంగణం కొత్త కాంతులతో వెలిగిపోయింది. ఈ శతాబ్ది ఉత్సవాలు విశ్వవిద్యాలయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోనున్నాయి.

# పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి -** పెట్రోల్, డీజిల్ విక్రయాల్లో బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరత సృష్టించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సీఎం సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రానికి మెజారిటీ ప్రాంతాల్లో సాధారణ స్థితి ఏర్పడుతుందని అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో పరిస్థితులపై ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి ప్రతీ 3 గంటలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. మీడియా, సోషల్ మీడియాలో వస్తోన్న కథనాలు, క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా



అధికారులు స్పందించాలని వివరించారు. అంతేకాకుండా పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సివిల్ సప్లై ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. సమస్య పరిష్కారానికి నిన్న రాత్రి నుంచి ఇప్పటి వరకూ తీసుకున్న చర్యలపై సీఎం వివరణ కోరారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో సాధారణ పరిస్థితిని తెచ్చేందుకు అధికారులు, ఆయిల్ కంపెనీల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉదయం డిస్పాచ్ సెంటర్ల నుంచి వెళ్లిన ఆయిల్ ట్యాంకర్లు ఈ రోజు సాయంత్రం వరకూ రిటైల్ బంకులకు చేరుకుంటాయని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు తెలిపారు. అంతేకాకుండా స్వయంగా కలెక్టర్లు, ఎస్పీల పర్యవేక్షణలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయిల్ సరఫరా జరిగేలా చూడాలని సీఎం సూచించారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఆయిల్ డిస్పాచ్ సెంటర్లకు వెళ్లి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. ఆయిల్ డిపోల నుంచి రిటైల్ బంకులకు ఎటువంటి జాప్యం లేకుండా ఆయిల్ ట్యాంకర్లు చేరుకునే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి


**మొదటిపేజీ తరువాయి -** రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే ప్రతి కార్యకర్త ధ్యేయం కావాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీజేపీ తన కుటిల యత్నాల్లో భాగంగా తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, అడ్డదారుల్లో ఓట్లను తొలగించే కుట్రను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బూత్ లెవల్ ఏజెంట్ నియామకం, పనితీరు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం బూత్ లెవల్ ఏజెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలు మన వద్ద అమలవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఇది సాధారణ విషయం కాదని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. వచ్చేసారి 2023



ఎన్నికల ఫలితాలు మళ్లీ రిపీట్ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలు గెలవడమే తమ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. త్వరలో కార్పొరేషన్ పదవుల భర్తీ ఉంటుందని హామీ ఇచ్చారు. నాయకులు తమ సమయంలో 80 శాతాన్ని పార్టీ కోసం కేటాయించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉంటేనే భవిష్యత్తు విజయాలు సాధ్యమవుతాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# 144 ఏళ్ల క్రితం కేదార్‌నాథ్

**మొదటిపేజీ తరువాయి -** 2026 కేదార్‌నాథ్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. పరమశివుడి పవిత్ర క్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు శీతాకాలం తర్వాత తిరిగి తెరుచుకోవడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ హిమాలయాల నడుమ కొలువైన ఈ శివయ్యను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు కఠినమైన ప్రయాణాన్ని సైతం లెక్కచేయకుండా వస్తున్నారు. యాత్ర ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే రికార్డు స్థాయిలో భక్తుల రద్దీ కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా, ఒకప్పటి కేదార్‌నాథ్ యాత్ర ఎలా ఉండేదో గుర్తుచేస్తూ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఆయన తన ‘ఎక్స్’ ఖాతాలో 1882లో తీసిన కేదార్‌నాథ్ ఆలయ అరుదైన ఫొటోను పంచుకున్నారు. ఇది కేదార్‌నాథ్‌కు సంబంధించిన అత్యంత పురాతన ఫొటోలలో ఒకటిగా భావిస్తున్నారు. ఈ ఫొటో తన దృష్టిని వెంటనే ఆకర్షించిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫొటో తీసిన



సమయంలో కేదార్‌నాథ్‌కు చేరుకోవడానికి సరైన రోడ్లు, రైలు మార్గాలు గానీ, హెలికాప్టర్లు గానీ అందుబాటులో లేవని మహీంద్రా తన పోస్ట్‌లో గుర్తుచేశారు. “హిమాలయాల ఒడిలో కొలువైన శివయ్య నిలయం” అంటూ కేదార్‌నాథ్‌ను అభివర్ణించిన ఆయన, ఆ రోజుల్లో యాత్రకు వెళ్లాలంటే అపారమైన సమయం, సహనం, అన్నింటికీ మించి దృఢమైన విశ్వాసం ఉండాలని అన్నారు. యాత్రికులకు అప్పట్లో గమ్యం కంటే ప్రయాణమే యాత్రలో కీలకమైన అనుభూతిని ఇచ్చేదని ఆయన వివరించారు. ప్రస్తుతం సాంకేతికత పెరిగి, సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల ఎక్కువ మంది భక్తులు సులభంగా దర్శనం చేసుకోగలగడం మంచి పరిణామమేనని అంగీకరిస్తూనే, ఆయన ఒక ఆలోచన రేకెత్తించే ప్రశ్నను లేవనెత్తారు. “యాత్రలో నెమ్మదిగా ప్రయాణిస్తూ, ఆ ప్రయాణాన్ని ఆస్వాదించే తత్వాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం లేదా?” అని ఆయన ప్రశ్నించారు. వేగం పెరిగిన ప్రస్తుత ప్రపంచంలో గమ్యం చేరడమే కాకుండా, ఆ ప్రయాణంలో లభించే అనుభవాన్ని కూడా మనం కోల్పోకుండా చూసుకోవాలనే సందేశాన్ని ఆయన తన పోస్ట్ ద్వారా పరోక్షంగా అందించారు.

## బీజేపీలో ఆప్ ఎంపీల విలీనానికి రాజ్యసభ ఆమోదం



**మొదటిపేజీ తరువాయి -** జాతీయ రాజకీయాల్లో పెను సంచలనం నమోదైంది. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు అధికారికంగా బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విలీనమయ్యారు. ఈ మేరకు రాజ్యసభ చైర్మన్ ఈ విలీనాన్ని ఆమోదించినట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. బీజేపీలో చేరిన ఏడుగురు ఎంపీలు ఎంతో క్రమశిక్షణ కలిగిన వారని, పార్లమెంటరీ నిబంధనలకు లోబడి పనిచేసే వారంటూ కిరణ్ రిజిజు కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారిని ఆహ్వానించిన మంత్రి, ఇదే సమయంలో విపక్షాల ‘ఇండి’ కూటమిపై విరుచుకుపడ్డారు. తుక్డే-తుక్డే ఇండి అలయన్స్‌కు గుడ్ బై చెప్పే సమయం వచ్చింది అంటూ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి.

## పద్మశ్రీ అవార్డులు-2027 నామినేషన్లకు తుది గడువు

**మొదటిపేజీ తరువాయి -** దేశంలో అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డులకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. 2027 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదానం చేసే పద్మ అవార్డుల కోసం నామినేషన్లు లేదా సిఫార్సులు పంపేందుకు జూలై 31వ తేదీని తుది గడువుగా నిర్ణయించినట్లు



సోమవారం వెల్లడించింది. ఈ ఏడాది మార్చి 15న ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా, నామినేషన్లను కేవలం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించనున్నట్లు స్పష్టం చేసింది. దేశంలో పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అత్యంత గౌరవప్రదమైన పురస్కారాలుగా గుర్తింపు పొందాయి. నామినేషన్లు పంపేవారు సంబంధిత వ్యక్తి సాధించిన అసాధారణ విజయాలు, సేవలను వివరిస్తూ గరిష్ఠంగా 800 పదాలకు మించకుండా ఒక సైటేషన్ జతచేయాలని హోం శాఖ సూచించింది. పద్మ అవార్డులను “ప్రజల పద్మ” (పీపుల్స్ పద్మ)గా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, కాబట్టి పౌరులందరూ తమను తాము నామినేట్ చేసుకోవడంతో పాటు ఇతరులను కూడా సిఫార్సు చేయవచ్చని తెలిపింది. సమాజంలో నిస్వార్థ సేవ చేస్తున్న మహిళలు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు వంటి వారిని గుర్తించి నామినేట్ చేయాలని ప్రభుత్వం కోరింది. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు సహా ప్రభుత్వ సేవకులు ఈ అవార్డులకు అర్హులు కారని, అయితే వైద్యులు, శాస్త్రవేత్తలకు దీని నుంచి మినహాయింపు ఉందని స్పష్టం చేసింది. 1954లో ప్రారంభమైన ఈ పురస్కారాలను ఏటా గణతంత్ర దినోత్సవం నాడు ప్రకటిస్తారు.

# ‘కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు కొత్త పార్టీ సంగతి తర్వాత’

**మొదటిపేజీ తరువాయి -** సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కవిత చెబుతున్నట్లు కేసీఆర్ ఎవరి బందీలో ఉన్నారని, కేసీఆర్ మర మనిషా మనసున్న మనిషా అని కవితకు జవాబివ్వాలన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోనని కేసీఆర్ దేవుడిపై ఒట్టు వేస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎక్స్‌పైరీ గడువు తీరిందని ఇక ఆ పార్టీతో పనిలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన శవంతో సమానమని, కేసీఆర్ తన శత్రువు కాదని కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమే అన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని కోరుకుంటోంది ఆయన కుటుంబమేనని అన్నారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

**మొదటిపేజీ తరువాయి -** ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రమాణ స్వీకారం అనంతరం మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని అన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయని, అన్నింటిని అధిగమిస్తూ ముందుకు సాగాలని అన్నారు. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో ముస్లింల ఓట్ల కోసం తనకు మంత్రి పదవి ఇచ్చారనే వాదనలో వాస్తవం లేదని అన్నారు.

# మే 4న బెంగాల్‌లో మిఠాయిలు పంచుతాం

**మొదటిపేజీ తరువాయి -** హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల మేర ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని తెలిపారు. తనను ఆశీర్వదించడానికి ఇంతమంది ప్రజలు వస్తారని ఊహించలేదని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి బీజేపీలో చేరిన తర్వాత ఒక కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా అది చేశానని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఒక కుటుంబం అంటూ లేదని, దేశ ప్రజలే తన కుటుంబమని వ్యాఖ్యానించారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని మోదీ అన్నారు. ఈ రోడ్డు షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. నాడు టీఎంసీ అధికారంలోకి రావడానికి కారణమైన ‘మా-మాటి-మనుష్’ నినాదాన్ని వారు వదిలివేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఆ పార్టీ నేతలు రాష్ట్రాభివృద్ధిని పక్కన పెట్టి దూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఎంసీ పాలనలో మహిళలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా దాడులు జరిగాయని మండిపడ్డారు. నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే నిందితులను వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు.

# అకోలాలో దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత

**మొదటిపేజీ తరువాయి -** మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో దేశంలోనే అత్యధికంగా 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు వీచాయి. ఈ సంవత్సరం మార్చి నెల నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు దాదాపు అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటాయి. దీనితో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఈ వారం మొత్తం దేశంలోని అనేక ప్రాంతాల్లో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నాగ్‌పూర్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల వరకు చేరుకోవచ్చని, కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం దేశంలోనే అత్యధికంగా అకోలాలో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. అమరావతి (మహారాష్ట్ర)లో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించింది. వాతావరణ శాఖ డేటా ప్రకారం, వార్ధాలో 46.4 డిగ్రీలు, యవత్మాల్‌లో 46 డిగ్రీలు, నాగ్‌పూర్‌లో 45.4 డిగ్రీలు, చంద్రాపూర్‌లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విదర్భ ప్రాంతంలో తీవ్రమైన వడగాలులు వీచాయని తెలిపింది. ఈ ప్రాంతంలో మంగళవారం వరకు ఈ వడగాలుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో బయటకు రాకూడదని అధికారులు సూచించారు.

## లింగోజిగూడా డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద పార్టీ జెండా ను ఎగరేసిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్త సంధ్య):** భారత రాష్ట్ర సమితి (భారస) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడా డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ స్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి దూరదృష్టి, దృఢమైన నాయకత్వం వల్ల తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని తెలిపారు. ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, సమగ్ర అభివృద్ధి దిశగా భారస ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తిలక్ రావు,ఆడాల రమేష్, దయానంద్, రాకేష్ ఠాగూర్, జగన్నాథ్ రెడ్డి, నర్సింహా గుప్తా, భాస్కర్ గంగపుత్ర, ఇంద్రాజీ, ఆశిష్, నాగేశ్వరరావు, శ్రీధర్, ప్రకాష్, శ్రీకాంత్, చిత్రం సాయి, షఫీ, వెంకట్ రెడ్డి, రాజేందర్, ప్రసాద్, యశ్వంత్, రుద్ర శ్రీను, అనిల్, వెంకటేష్ గౌడ్, దిలీప్, అనూష, విజయ్ గౌడ్, దేవి, లక్ష్మి గార్లు తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతంగా చత్రపతి శివాజీ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 ముగింపు

### విజేతగా నిలిచిన లయన్ వారియర్స్ జట్టు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** చత్రపతి శివాజీ ప్రీమియర్ లీగ్ (జుగ్రూ) సీజన్1 ఈ నెల 19న ప్రారంభమై, 26న ఘనంగా ముగిసింది. మొత్తం ఆరు ఫ్రాంచైజీ జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో లయన్ వారియర్స్ మరియు రుద్రా ఎలెవన్ జట్లు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన లయన్ వారియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన రుద్రా ఎలెవన్ జట్టు 170 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో లయన్ వారియర్స్ జట్టు విజేతగా నిలిచింది. ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి డా. బి.ఎస్ రావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత మధు, సేవాలాల్ వారియర్స్ అధినేత లకావత్ స్వరాజ్, బండారి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు ఇరు జట్ల క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించిన నాయిని రాజేష్, బండారి సాగర్, కోల హరీష్, తెలంగాణ క్రాంతి, నిశాంత్, బైపల్లి మహేష్, నవీన్, వికాస్, దినేష్, ప్రసన్న బాబు, సాదత్, సమీర్, సాయి చరణ్, కౌశిక్, నిరంజన్, వినయ్, మనోహర్‌లను అభినందించారు. మొత్తం టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో దత్తత సహాయ కేంద్రం ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27, (వార్త సంధ్య ) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఈరోజు అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు వారి చేతుల మీదుగా దత్తత సహాయ కేంద్రం ప్రారంభించబడింది. దత్తత ప్రక్రియలు, చట్టపరమైన నిబంధనలు, అవసరమైన పత్రాలు మరియు కౌన్సెలింగ్‌పై పౌరులకు మార్గదర్శకత్వం అందించడం ఈ సహాయ కేంద్రం ఉద్దేశం. దత్తత కోరుకునే తల్లిదండ్రులు, కుటుంబాలకు ఇది ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (ఐసిడిఎస్), జిల్లా బాలల పరిరక్షణ అధికారి (ఐసిపిఎస్), శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల పాలన కార్యక్రమంలో బాలల సంక్షేమ సేవలను బలోపేతం చేయడానికి, దత్తత సేవల్లో పారదర్శకత తీసుకురావడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.

## వల్లంపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ.



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఏప్రిల్ 27(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామంలో సోమవారం కోరుట్ల సీఐ కే లక్ష్మీనారాయణ సిసి కెమెరాలు ప్రారంభించారు. బెహరన్ లో నివాసముంటున్న గ్రామానికి చెందిన కొందరు యువకులు సంఘంగా ఏర్పడి గ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో సీసీ కెమెరాల అవసరాన్ని వారు గుర్తించి సుమారు రూ.1 లక్షా 50 వేల, విలువగల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వల్లంపల్లి గ్రామ సర్పంచ్ సట్ట భూమేష్ నేతృత్వంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం సిఐ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. విదేశాలలో ఉన్న గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇలాంటి ప్రజా ఉపయోగకరమైన పనులు నిర్వర్తించడం సంతోషకరమైన విషయమని అన్నారు. తన సర్కిల్ పరిధిలోని మిగతా గ్రామాల ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఇలాంటి ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన బహరేన్ నివాస గ్రామస్తులు, గ్రామ ప్రజలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. అనంతరం మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటే పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో మరింత గొప్పగా సేవలు చేసే అవకాశం ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటుగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో బాలింతలకు కోడిగుడ్లు, పౌష్టికాహారం అందజేత

### భాగ్యలక్ష్మి కి సెల్ ఫోన్లు, ఆయాలకు గ్యాస్ స్టవ్లు అందజేశారు

### కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసే గట్టయ్య



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** మంథని మండలం కన్నాల గ్రామ అంగన్వాడి సెంటర్ లో సోమవారం బాలింతలకు కోడిగుడ్లు మరియు పౌష్టిక ఆహారం అందజేశారు. ప్రభుత్వం అందజేసిన అంగన్వాడి భాగ్యలక్ష్మి కి సెల్ ఫోన్, ఆయాలకు గ్యాస్ స్టవ్ లు, బాలింతల తల్లిదండ్రులకు కోడిగుడ్లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ బాలింతలకు చిన్నారుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందజేసిన కోడిగుడ్లు బాలామృతం ప్యాకెట్లు సమృద్ధిగా వాడుకోవాలని పిల్లల ఎదుగుదలకు దోహద పడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కేశెట్టి మధుకర్, అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, ఆయాలు సునీత, లింగమ్మ, పిల్లల తల్లిదండ్రులు జంగిలి శ్రీనివాస్,సంపత్ పాల్గొన్నారు.

# మంథని గర్ల్స్ హై స్కూల్‌లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### విద్యార్థులకు కంప్యూటర్, ఏఐ ,రోబోటిక్స్ శిక్షణ

### రెండు సెషన్లలో తరగతుల నిర్వహణ

**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్-27( వార్త సంధ్య) :** మంథని గర్ల్స్ హై స్కూల్‌లో సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌ను ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. మొత్తం 65 మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకుని శిక్షణలో పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజుకు రెండు సెషన్లలో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. “సూపర్ సమ్మర్ ” పేరుతో కంప్యూటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మంథని జడ్‌పీ హై స్కూల్ (గర్ల్స్)లో ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్ నైపుణ్యాలతో విద్యార్థులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జడ్‌పీహెచ్‌ఎస్ (జి) మంథని ప్రధానోపాధ్యాయురాలు సుమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్‌పీ రవీందర్, డి.కుమార్, కె.శ్రీనివాస్, విజయ్,.శ్రీనివాస్, సీఆర్‌పీ రాధిక, టీ–ఫైబర్ బృందం (జె.ఎస్. రాహుల్ ఆధ్వర్యంలో) పాల్గొన్నారు. ఈ “సూపర్ సమ్మర్ ” క్యాంప్ 5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది.



ఐటీ,ఈసీ శాఖకు చెందిన టీ–ఫైబర్ మరియు సూపర్ టీచర్ సంస్థల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, డిజిటల్ అంతరాన్ని తగ్గించి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను సరదాగా అందించడమే లక్ష్యంగా నిర్వహించబడుతోంది. జిల్లాలో ఒక నెలపాటు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. మంథని,



రామగుండం, పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాల్లో ఒక్కో వారంగా క్యాంప్ నిర్వహించి, మే 26న పెద్దపల్లి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.


**ల్షెడ్యూల్ వివరాలు:**

మంథని : ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు,రామగుండం : మే 3 నుండి మే 9 వరకు, పెద్దపల్లి : మే 10 నుండి మే 16 వరకు, సుల్తానాబాద్ : మే 17 నుండి మే 23 వరకు, జిల్లా స్థాయి పోటీలు :మే 26, పెద్దపల్లి కలెక్టరేట్ లో ఉంటాయని, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇటువంటి శిక్షణలు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# భారతదేశశీ నుంచి గోవధను పూర్తిగా నిర్మూలించాలి

### గోమాతను రాజ్యమాతగా స్వీకరించాలి

**పెద్దపల్లి,:మంథని, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** భారతదేశ వ్యాప్తంగా సోమవారం గోమాత గౌరవ దినోత్సవం సందర్భంగా గోమాతను రాజ్యమాతగా చేయాలని భారతదేశంలో గోవధ నిషేధించాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మంథని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎండీ ఆరిఫొద్దీన్ కు గో ఆరాధికులు సబ్బని సంతోష్, సామల అశోక్, వొజ్జల మురళీకృష్ణ, దాసరి శ్రవణ్, రేపాక శంకర్, బూడిద తిరుపతి, నారమళ్ళ కృష్ణ, గుడ్ల గురువేశ్, చంద్రన్న, కమలేష్, మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తాసిల్దార్ ద్వారా అభ్యర్థించారు. ఆవు జాతిమాత, జాతీయ దేవత, జాతీయ ఆరాధన, జాతీయ వారసత్వం లేదా జాతీయ ఫౌండేషన్ అనే గౌరవనీయ హోదాను గోమాత కల్పించాలనిల గో సేవ కోసం చట్టం చేయాలని భారతదేశంలో గోవధ పూర్తిగా నిర్మూలించాలని,ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. భారతదేశంలో ప్రతి రాష్ట్రంలో తగిన అటవీ భూమి లేదా మేత భూమిలో కనీసం ఒక గోసంరక్షణ కేంద్రాన్ని తెరవాలని, ప్రతి గ్రామపంచాయతీలో నిరుపేద రైతుకు సూడి ఆవుల కోసం నందిషాల ఏర్పాటు చేయాలని, గో హత్యకు పాల్పడే వారికి మరియు ఆవుల అక్రమ రవాణాలో పాల్గొన్న నేరస్తులకు జీవిత ఖైదు వంటి శిక్ష విధించే నిబంధన ఉండాలని, జిల్లా స్థాయిలో ప్రత్యేక పంచగవ్య ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని, హైవేలపై ఆవు ప్రమాదాలను నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని, గాయపడిన పశువులకు



తక్షణ చికిత్స మరియు అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, ఈ కార్యక్రమాన్ని గో సేవ గో గౌరవ కోసం అన్ని తహసీల్దారుల కు మెమోరండం సమర్పించచారు. ఈ విషయమై ప్రభుత్వం నుండి సానుకూలంగా ప్రకటన వెలువడినట్లయితే జులై 10న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతూ అన్ని జిల్లా కలెక్టర్లకు ధన్యవాదాలు కార్యక్రమం తెలియజేస్తామని. ఏదైనా కారణం చేత నిర్దేశించిన తేదీ నాటికి ఫలితం రాకపోతే 2026 అక్టోబర్ 27వ తేదీ మంగళవారం అన్ని జిల్లాలు మరియు తాసిల్దార్ కార్యాలయం సాధువులు అందరితో కలిసి నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు తెలిపారు .

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27( వార్త సంధ్య) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన ఉప్పు కేతమ్మ 59/ఈ సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమి గత 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వ భూమిని తమ పేరు మీద పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తాసిల్దార్ ముత్తారంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన దిండు. స్వప్న ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం నల్ల పోచమ్మ వాడకి చెందిన రజియా బేగం డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తీవ్రతలో ప్రజావాణి అర్జీదారులకు ఉపశమనం కలిగించేందుకు ఉచిత మజ్జిగ పంపిణీ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### మిషన్ వాత్సల్య స్టాల్ ద్వారా బాలల సంక్షేమంపై అవగాహన పెంచాలి





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(వార్త సంధ్య) :** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ రాంరెడ్డి తో కలిసి సోమ వారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా దూర ప్రాంతాల నుండి తమ సమస్యల విన్నపం కోసం కలెక్టరేట్‌కు వచ్చే సామాన్య ప్రజలకు ఉపశ మనం కలిగించాలనే ఉద్దేశంతో ఉచిత మజ్జిగ పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.అంతకంటే ముందు, కలెక్టరేట్ ఆవరణలో మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “మిషన్ వాత్సల్య – బాలల పరిరక్షణ సేవలు “స్టాల్‌ను కలెక్టర్ ప్రారంభించారు. బాలల హక్కుల రక్షణ, అనాథ పిల్లల సంరక్షణ కోసం ప్రభుత్వం అంది స్తున్న సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్య ంగా స్పాన్సర్‌షిప్ (ఆర్థిక సహాయం), పిల్లల దత్తత వంటి అంశాలపై అర్హులకు సరైన సమాచారం చేర వేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జి.కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రియల్ టైం డేటా ఎంట్రీ చేపట్టాలి

### మంథని సహకార సంఘం అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్




**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రియల్ టైం డేటా ఎంట్రి చేపట్టాలని మంథని సహకార సంఘం అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ ట్యాబ్ ఆపరేటర్లకు సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని కార్యాలయంలో సెంటర్ ఇంచార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లకు అవహగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సహకార సంఘం అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసే సమయంలోనే అప్పటికప్పుడు ట్యాబ్ లో డేటా ఎంట్రి చేయాలని, ఖచ్చితంగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. అలాగే



జీపిఎస్ ఉన్న వాహనాల ద్వారా మాత్రమే రైస్ మిల్లులకు ధాన్యం రవాణా చేయాలని అన్నారు. వరి ధాన్యం లోడ్ చేసే సమయానికి మీకు ఏ మిల్లు కేటాయించారో ముందే తెలియదని, ఇకపై మాన్యువల్ మిల్లు అలాట్ మెంట్ ఉండదని అన్నారు. ఆన్ లైన్ లో ట్రక్ చిట్ జనరేట్ చేసిన తర్వాత మాత్రమే ఆటోమేటిక్ గా రైస్ మిల్లు పేరు చూపిస్తుందని, ట్రక్ చిట్ లో ఏ మిల్లు పేరు చూపిస్తుందో ఆ మిల్లు కు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ ఇంచార్జీలు తప్పనిసరిగా రికార్డు ల్లో ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ట్రాన్స్పోర్ట్ చేసిన ధాన్యం వివరాలు విధిగా నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో ధాన్యాన్ని శుభ్రపర్చాలని,17 శాతం తేమ కలిగిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు సెంటర్ కు ధాన్యం తీసుకువచ్చే సమయంలోనే వారి నుంచి అదార్ కార్డు జీరాక్స్, పట్టా పాస్ పుస్తకం జీరాక్స్, బ్యాంకు పాసు పుస్తకం జీరాక్స్, ఓటిపి వచ్చే సెల్ నంబర్ ను సేకరించాలని అన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, సెంటర్ ఇంచార్జీలు,ట్యాబ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 29 న ఏఐటియుసి ఆర్జీ వన్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

### అర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను.



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి), అర్జీ వన్ బ్రాంచి జనరల్ బాడీ సమావేశం ఎప్రిల్ 29న సాయంత్రం ఐదు గంటలకు గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏర్పాటు చేయనైనదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి), అర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు పాల్గొని సింగరేణి లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల పై ప్రసంగిస్తారని ఆయన పేర్కొన్నారు. కనుక ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి డెలిగేట్ లు, ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు మరియు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.

# హైదరాబాద్ గాంధీ భవన్‌లో 'సంఘటన్ సృజన్ అభియాన్' సమీక్షా సమావేశం లో పాల్గొన్న

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో నిర్వహించిన 'సంఘటన్ సృజన్ అభియాన్' సమీక్షా సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, సభ్యత్వ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరై పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. ఇతర ఎంపీలు, డీసీసీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, బూత్ స్థాయిలో కేడర్‌ను చురుకుగా పనిచేయించే విధంగా ప్రణాళికలు రూపొందించాలి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలి, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని అన్నారు. 'సంఘటన్ సృజన్ అభియాన్' ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత బలపడుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఏప్రిల్ 27(వార్త సంధ్య):** జగిత్యాల మండలం మోరపెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జెండా పండుగను నిర్వహిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం గత 10 సంవత్సరాల కాలంలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు నాయకులు వివరించారు. తెలంగాణ ఏర్పాటుతోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని, ప్రజల జీవితాల్లో విశేష మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఆకునూరి గంగారాజం,గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి,వార్డు సభ్యులు తిరుపతిరెడ్డి, విజయ్, లక్ష్మణ్, లింగన్న, చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ లింగరెడ్డి, ప్రకాష్, మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, నాయకులు రామ్మోహన్ రెడ్డి,మల్లారెడ్డి, రాజిరెడ్డి, దయాకర్ రావు, భీమ్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు శేఖర్, నరేష్, గంగాధర్,బన్నీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారులు సమస్యలు పరిష్కరిస్తాం

**: ప్రితం, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 27 :** ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా సోమవారం నాడు తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘము రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రితశీ మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కార మార్గాన్ని చూపే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ టూరిజం సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు అంజన్న, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జవాజి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# పెట్రోల్ బంకుల్లో డీజిల్ పెట్రోల్ కొరతను నివారించాలి

**లింగాల రవికుమార్,గుంతేటి వీరభద్రం**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 27 :** తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ దొరకక బైకు ఆటో అంబులెన్స్ లు కార్లు పలు వాహనాల వినియోగదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సివిల్ సప్లై అధికారులు ప్రజల కష్టాలు తీర్చేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని వినియోగదారుల సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం లు డిమాండ్ చేశారు ఆయిల్ కంపెనీలు పెట్రోల్ బంకులకు యధాతథంగా పెట్రోల్ డీజిల్ సప్లైచేయడంలో ఆలస్యం వహించడం మరియు కొంతమంది పెట్రోల్ బంక్ యజమానులు పెట్రోల్ డీజిల్ ఉన్నప్పటికీ వినియోగదారులకు పెట్రోల్ డీజిల్ పోయకుండా నో స్టాక్ బోర్డులు పెట్టడం గంటలకొద్దీ వినియోగ దారులను వెయిట్ చేపిస్తూ ఆంక్షలు విధిస్తూ పెట్రోల్ డీజిల్ పోయకపోవడంపై ప్రభుత్వాధికారులు వెంటనే చర్యలు చేపట్టి కొరతను నివారించాలని లింగాల రవికుమార్ డిమాండ్ చేశారు పలు బంకులను సందర్శించి వినియోగదారుల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు

# మంథనిలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణం



**పెద్దపల్లి, మంథని ,ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** మంథని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సిల్వర్ జూబ్లీ 25 సంవత్సరాల వేడుకల సందర్భంగా సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని గౌడ సంఘం సభ్యులు, భారీ ఎత్తున గౌడ కులస్తులు కళ్యాణంలో పాల్గొని అమ్మవారిని సేవించారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి.



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఏప్రిల్ 27(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ గో సమ్మాన్ అభియాన్ ఆధ్వర్యంలో దేశీయ గోవును జాతీయ జంతువు గా ప్రకటించాలని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సాధుసంతుల పిలుపుమేరకు గోసంతతిని కాపాడాలని అందుకుగాను గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఈ ఉద్యమం చేపట్టడం జరిగిందని గో ఆరాధన దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రికి కలెక్టర్లకు,మండలం తహాసిల్దారులకు గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే గోవును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తురగ రాజారెడ్డి,గో సమ్మాన్ అభియాన్ నాయకులు ఎనగందుల రమేష్,కాయితి గంగాధర్, సతీష్, శంకర్,శైలంధర్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ డివిజన్ లో దొంగల సందడి.

**తాళాలు వేసిన ఇండ్ల లో దొంగతనాలు**

**చోరికి గురి అవుతున్న ఇత్తడి సామానులు, గ్యాస్ సిలిండర్ లు**

**దొంగతనాలా నివారణకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలి**

**డివిజన్ లో సిసి కెమేరాలు, పోలీసు పెట్రోలింగ్ ను నిరంతరం ఏర్పాటు చేయాలి**

**డివిజన్ ను టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వన్ టౌన్ లో కలపాలి.**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ లో దొంగల సందడి మొదలైందని, దొంగ తనాల నివారణకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. జనగామ డివిజన్ లో గత కొద్ది రోజులుగా దొంగలు తాళాలు వేసిన ఇండ్ల లోని విలువైన సామాన్లు మాయం చేస్తున్నారని, ముఖ్యంగా ఇత్తడి సామానులు, గ్యాస్ సిలిండర్ లు చోరికి గురి అవుతున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికీ నాలుగు ఇండ్లలో చోరీలు జరిగాయని, బాధిత కుటుంబాలు దొంగ తనాల పై 8వ కాలనీ లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని, దీని పై పోలీసులు కూడా డివిజన్ కు వచ్చి విచారణ జరిపారని, దొంగల ఆచూకీ లభించలేదని, ఐనా దొంగ తనాలు ఆగడం లేదని ఆయన అన్నారు. జనగామ డివిజన్ పోలీస్ స్టేషన్ కు చాలా దూరంగా ఉండటంతో బాధిత కుటుంబాలు ఎవరు ఫిర్యాదు చేయరనే ఆలోచనతో దొంగలు ఈ ప్రాంతాన్ని దొంగతనాలకు ఎంచుకున్నట్లు ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. డివిజన్ లో సిసి కెమెరాలు ఉన్నా అవి పని చేస్తున్నాయో లేదో తెలియడం లేదని, అవి పని చేసే విధంగా లేని చోట సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా, దాంతో పాటు పోలీసు పెట్రోలింగ్ ను ఏర్పాటు చేసి డివిజన్ లో దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను కోరారు. అదేవిధంగా ఆరవ డివిజన్ జనగామను టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు మార్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటన లో కోరారు.

# అల్లాపూర్ ప్రభుత్వ భూముల కబ్జాపై 'హ్యాట్రిక్' నేతకు కాంగ్రెస్ బహిరంగ సవాల్!

**అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరు?**

**4.17 గుంటల భూమి 2 ఎకరాలకు ఎలా తగ్గింది?**

**కూకట్‌పల్లి అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం**

**- స్థానిక కాంగ్రెస్ నేతల ఘాటు విమర్శలు.**




**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** అల్లాపూర్ సర్వే నెంబర్ 18లో గల ప్రభుత్వ భూముల వ్యవహారం ఇప్పుడు నియోజకవర్గంలో రాజకీయ దుమారం రేపుతోంది. గత పదేళ్లుగా మదర్సా నిర్మిస్తామని నమ్మబలికి, ఎన్నికల్లో ఓట్లు దండుకున్న 'హ్యాట్రిక్' నాయకులు ఇప్పుడు పేదవాడి పొట్ట కొడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. 4 ఎకరాల 17 గుంటల విస్తీర్ణం కలిగిన భూమి నేడు 2 ఎకరాలకు కుంచించుకుపోవడానికి కారణం స్థానిక నాయకుల అవినీతి కాదా అని వారు ప్రశ్నించారు.

### పేదలను వంచించిన భూ మాఫియా

ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి, అమాయక పేద ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకున్నది స్థానిక నాయకులేనని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. "కబ్జాలు చేసి ప్లాట్లు అమ్మింది మీ నాయకులు.. తీరా ఇప్పుడు అధికారులు చర్యలు తీసుకుంటుంటే హైడ్రాపై బురద చల్లడం మీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని వారు మండిపడ్డారు. పేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లు కూల్చివేతకు గురైతే, ఆ పాపం కచ్చితంగా కబ్జాదారులకే తగులుతుందని హెచ్చరించారు.

### విచారణకు సిద్ధమా?

ఈ భూ కుంభకోణంపై హైడ్రా , రెవెన్యూ లేదా పోలీస్ శాఖ.. ఏ విభాగంతో విచారణ చేయించాలో మీరే తేల్చుకోవాలని, అందుకు తాము పూర్తి సహకారం అందిస్తామని సవాల్ విసిరారు. మానసిక ఒత్తిడితో అసంబద్ధ ప్రేలాపనలు మానుకొని, యోగా కేంద్రాల్లో చేరి ప్రశాంతత పొందాలని స్థానిక నేతలకు ఎద్దేవా చేశారు.

### 400 కోట్ల ఆరోపణలపై క్లారిటీ

కాంగ్రెస్ పార్టీపై వస్తున్న 400 కోట్ల భూ కబ్జా ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. "బట్టకాల్చి మీద వేయడం మీ పార్టీకి అలవాటు. మా పార్టీ నాయకులు ఎవరైనా కబ్జాకు పాల్పడితే పేర్లు బయటపెట్టండి. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడమే కాకుండా, ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిస్తాం" అని స్పష్టం చేశారు. ఇప్పటికే రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు స్పందించి అక్రమ నిర్మాణాలపై కేసులు నమోదు చేశాయని గుర్తు చేశారు.

### అభివృద్ధే మా ధ్యేయం

రాజకీయ లబ్ధి కంటే ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని, అధికారుల మీద బురద చల్లడం ఆపి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు. అప్పుడే 'హ్యాట్రిక్' అనే పేరుకు సార్థకత ఉంటుందని వారు పేర్కొన్నారు.

# ఏప్రిల్ 30న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27( వార్త సంధ్య) :** ఏప్రిల్ 30న గురువారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, నంది మేడారం సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రీషియన్ పెద్దపల్లి జిల్లా ఆస్పత్రి నందు, సామాజిక ఆసుపత్రి నంది మేడారం) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏప్రిల్ 30న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు వేతనం ఉంటుందని ,ఇతర వివరాలకు 8499061999,9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎక్లాస్ పూర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** మంథని మండలం లోని ఎగ్లాస్ పూర్ గ్రామంలో నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ పర్వతాలు హాజరై మాట్లాడారు,చిన్నారుల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి స్థాయిలోనే బలపడుతుందని, పిల్లల అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి.సుజాత, ఆశా వర్కర్ కే.లక్ష్మి, గర్భిణులు, బాలింతలు, తల్లులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 ( వార్త సంధ్య ) :** నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, 2దీఎఖ హౌసింగ్ పథకాల పురోగతి పై హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. సమావేశంలో పథకాల అమలు వేగవంతం చేయడం, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్లు, 2దీఎఖ పథకాలు సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , సంబంధిత ఎమ్మెల్యేలు, హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తలసీమియా రహిత తెలంగాణే లక్ష్యం : రక్తదాన శిబిరంలో ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** తలసీమియా రహిత తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పిలుపునిచ్చారు. ఛత్రపతి ధర్మ రక్షణ సేన అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రోడ్ నెంబర్ 1లో నిర్వహించిన భారీ రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచంలో మనిషి సృష్టించలేనిది ఏదైనా ఉందంటే అది కేవలం రక్తం మాత్రమేనని అన్నారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు నెలకు ఒకటి రెండు సార్లు రక్త మార్పిడి తప్పనిసరని, ప్రస్తుతం వేసవి కాలం కావడంతో రక్త నిల్వల కొరత ఏర్పడిందని గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని, ఒక్కసారి రక్తదానం చేస్తే ఒక ప్రాణాన్ని కాపాడినట్లేనని ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో దాతల నుండి మొత్తం 122 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన యువతను, వారి కుటుంబాలను 'రక్తదాతల కుటుంబం'గా గుర్తిస్తామని నిర్వాహకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి ధర్మ రక్షణ సేన సభ్యులు, జనసేన పార్టీ నాయకులు మరియు స్వచ్ఛంద కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తమ పిలుపు మేరకు రక్తదానానికి సహకరించిన దాతలకు మరియు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్య విజ్ఞానానికి అద్వితీయ వేదిక : 'చైతన్య మెమోరియల్ సెంటర్' ప్రారంభం




**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** సమాజ సేవలో నిరంతరం తపించే శ్రీ జనంపల్లి విక్రమ్ దేవ్ రావు గారు తన కుమారుని జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చైతన్య మెమోరియల్ సెంటర్ ఘనంగా ప్రారంభమైంది. వైద్య విజ్ఞానం, సామాజిక చైతన్యం లక్ష్యంగా రూపొందిన ఈ కేంద్రాన్ని శ్రీ విక్రమ్ దేవ్ రావు, శ్రీమతి జ్యోతి రావు దంపతులు ఆవిష్కరించారు. యువతలో చైతన్యం రగిలించడం, సృజనాత్మక ఆలోచనలను పంచుకోవడం మరియు మానవాళికి మేలు చేసే వైద్య విజ్ఞాన వేదికగా తీర్చిదిద్దడం. ఆలోచనలు, ఆశయాలు కలిసే పవిత్ర ఆలయంగా, సమాజ శ్రేయస్సు కోరే చర్చలకు ఇది నిలయం కావాలని వ్యవ స్థాపకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి మీరా రావు, ఆదిత్య రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణా రావు, జనంపల్లి మరియు పింగళి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే రామదేవరావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కె. కమలాకర్, శివానంద రీహాబిలిటేషన్ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు...

**రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి..**

**జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు జన్మదిన వేడుకలను కొత్తగూడెం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలంలో గల బిజెపి జిల్లా కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అదేవిధంగా జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర బిజెపి రథసారథి, కాషాయ యోధుడు, నిత్యం తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తున్న తపస్వి నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ, పార్టీ పటిష్టతకై అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి ఆదరణ పెరిగిందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందన్నారు. బిజెపి పార్టీ అధ్యక్షులుగా రామచంద్రరావు పార్టీ బాధ్యతలు చేపట్టిన అనంతరం జరిగిన ఎన్నికల సందర్భంలో పార్టీకి ఓటింగ్ శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చే విధంగా ఇంకా పట్టు విడవని విక్రమార్కుడిలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాటోత్ వెంకన్న, బలగం శ్రీధర్, నరేంద్రబాబు, భూక్య రవినాయక్, సలీం, రాకేష్, మురళి, ఎల్.రమేష్, బాలరాజు, రవీందర్, సుధాకర్, హైట్ శ్రీనివాస్, నవీన్, మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి, కవిత, కళావతి బిజెపి పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రానిది పచ్చి 'ఇంధన' మోసం..

**సామాన్యుడిపై భాజపా సర్కార్ నైచ్యం!**

**మాయ మాటలు మాని.. బంకుల వద్ద క్యూలైన్లను చూడండి:**

**సర్పంచ్ లావుడ్యా పూర్ణ ఆగ్రహం**

**భద్రాద్రి జిల్లాలో చుక్క డీజిల్, పెట్రోల్ కోసం బారులు..**

**వాహనదారుల కన్నీళ్లు వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అబద్ధపు ప్రచారాలు!**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు సామాన్య జనమే బలి కావాలా? ఢిల్లీ పెద్దల మాయ మాటలతో కడుపు నిండుతుందా.. అంటూ రేగళ్లపాడు పెద్దతండా సర్పంచ్ లావుడ్యా పూర్ణ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జిల్లాలో నెలకొన్న తీవ్రమైన పెట్రోల్, డీజిల్ కొరతను నిరసిస్తూ కేంద్ర వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి ఇంధన సరఫరాను కూడా సక్రమంగా చేయలేని స్థితిలో కేంద్రం ఉందని మండిపడ్డారు. కొరత లేదని ప్రభుత్వం చెబుతున్న మాటలు పచ్చి అబద్ధాలని, జిల్లాలోని బంకుల వద్ద కనిపిస్తున్న కిలోమీటర్ల మేర క్యూలైన్లే కేంద్ర వైఫల్యానికి సజీవ సాక్ష్యాలని ధ్వజమెత్తారు. ప్రజలను మోసం చేస్తూ కాలం గడపడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు నిల్వలు లేవా..? లేక కావాలనే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా...? అని నిలదీశారు. పెట్రోల్ లేక సామాన్యుడి ప్రయాణం, డీజిల్ లేక రైతన్న నాగలి ఆగిపోయిందని.. దీనికి కేంద్రమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బంకుల చుట్టూ తిరగలేక, పనిపాటలు వదులుకుని క్యూలైన్లలో వేచి చూడలేక జనం నరకం చూస్తున్నారని పూర్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు ఆపి, తక్షణమే పెట్రోల్ నిల్వలను పునరుద్ధరించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో బాధితులతో కలిసి రోడ్ల మీదకు వచ్చి కేంద్రానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# స్వీయ గణనలో ప్రజలు అధికంగా పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మే 11 నుంచి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్‌ద 33 ప్రశ్నలతో గృహ వివరాల సేకరణ**

**ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఆన్ లైన్ ద్వారా స్వీయ గణనకు అవకాశం**

**రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం**

**విద్యా నాణ్యత పెంపులో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రగామి**

**సెన్సస్-2027, యాసంగి ధాన్యం కొనుగోలు, విద్యా రంగ సంస్కరణలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27( వార్త సంధ్య) :** స్వీయ గణనలో ప్రజలు అధికంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం నిర్వహించి సెన్సస్-2027, యాసంగి ధాన్యం కొనుగోలు, విద్యా రంగ సంస్కరణలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి సెన్సస్ నిర్వహించబడుతోందని, కోవిడ్ కారణంగా ఆలస్యమైనప్పటికి ఇప్పుడు 16వ జన గణన చేపడుతున్నామని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సస్ చట్టబద్ధంగా నిర్వహించబడే ప్రక్రియ అని, ఇందులో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను ఇవ్వాలని, ఎవరూ సమాచారం దాచకూడదని స్పష్టం చేశారు. జనగణన రెండు దశల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ చేపట్టి ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు సేకరిస్తామని చెప్పారు. ఇందులో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్, ఫోన్, ఇంటర్నెట్, తరచుగా వినియోగించే ఆహార ధాన్యాలు వంటి అంశాలు నమోదు చేస్తారని మొత్తం 33 ప్రశ్నల ద్వారా గృహ వివరాలు సేకరించి డిజిటల్‌గా భద్రపరుస్తామని పేర్కొన్నారు. రెండో దశగా 2027 ఫిబ్రవరి-మార్చి నెలల్లో జనాభా గణన నిర్వహిస్తామని తెలిపారు. జనగణన మొత్తం డిజిటల్ విధానంలో నిర్వహించ బడుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 1548 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించగా, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, సుమారు 800 మంది జనాభా ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ )కు అవకాశం కల్పించామని తెలిపారు. ఒవ.ఎవఅంబం.స్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేస్తే సరిపోతుందని చెప్పారు. నమోదు అనంతరం రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు 11 అంకెల ప్రత్యేక నంబర్ వస్తుందని, ఆ నంబర్‌ను ఎన్యుమరేటర్‌కు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ఏవైనా పొరపాట్లు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సరిచేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. 11 అంకెల నంబర్ ఇవ్వే సమయంలోనే తప్పులు సరిచేయాలని సూచించారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్‌కు క్యూ ఆర్ కోడ్ ఉన్న ఐడీ కార్డు ఉంటుందని చెప్పారు. స్వీయ గణన ప్రక్రియను ప్రజలకు స్పష్టంగా వివరించామని తెలిపారు. డిజిటల్ విధానం వల్ల వేగంగా, ఖచ్చితంగా గణన పూర్తవుతుందని, డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. యాసంగి 2025-26 సీజన్‌కు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 345 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయడంతో ఇకపై మాన్యువల్ ట్రక్ షీట్ ఉండదని స్పష్టం చేశారు. రాబోయే రెండు రోజుల్లో కొనుగోలు వేగం పెరుగుతుందని, రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. గతంలో ఒక రోజులో 19 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. వేసవి తీవ్రత కారణంగా హమాలీల లోడింగ్ సమస్యలు ఉన్నప్పటికీ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ధాన్యాన్ని 112 రైస్ మిల్లులకు కేటాయించినట్లు తెలిపారు. సీఎంఆర్ బియ్యం డెలివరీలో 2024-25 ఖరీఫ్ 100 శాతం, రబీ 93 శాతం, 2025-26 ఖరీఫ్ 36 శాతం పూర్తయ్యిందని తెలిపారు. సీఎంఆర్ డెలివరీలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్ సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. విద్య, ఆరోగ్య రంగాలకు జిల్లా పరిపాలన అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు విద్యా నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. జిల్లాలోని 340 ప్రాథమిక పాఠశాలలకు రిసోర్స్ పర్సన్లు పంపి బోధనలో మెరుగుదల కోసం సూచనలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఓరల్ రీడింగ్, రీడింగ్ కంప్రహెన్షన్, గణిత సామర్థ్యాలు వంటి పారామీటర్లలో గణనీయమైన పురోగతి సాధించామని చెప్పారు. ఈ పురోగతిని గుర్తించి సీర్ట్ పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో టాప్ పెర్ఫార్మర్‌గా గుర్తించి కేస్ స్టడీకి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో సీనియర్ ఉపాధ్యాయులతో ప్యానెల్ ఏర్పాటు చేసి ప్రతి తరగతిని పరిశీలించి ఉపాధ్యాయులకు వ్యక్తిగతంగా సూచనలు ఇస్తున్నామని చెప్పారు. ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు అందే విద్యా నాణ్యతపై నిరంతరం దృష్టి కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్,ఈడిఎం కవిత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ

## పాత పాల్వంచలో మాస్టర్ ఇకె ఉచిత వైద్య శిబిరం





**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** మానవసేవే మాధవసేవ అన్న భావంతో మాస్టర్ ఇకె సేవలు కొనసాగుతున్నాయని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మాస్టర్ ఇకె (ఎక్కిరాల కృష్ణమాచార్య) ఆధ్యాత్మిక సేవా సంస్థ శతాబ్ది మహోత్సవాల సందర్భంగా గ్రామసేవా యజ్ఞంలో భాగంగా సోమవారం పాత పాల్వంచలోని 46వ డివిజన్ మైసమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ "వైద్యో నారాయణ హరి" అన్న భావంతో జుఖ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజలు ఉచిత హోమియో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొత్వాల దంపతులు ఇకె ట్రస్ట్ సేవకులు, నిర్వాహకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి రవికాంత్, కె శ్రీనివాసరావు, వి ఖాదేంద్రబాబు, రెడ్డి రామారావు, తాటిపల్లి ధనలక్ష్మి, గడదాసి విజయలక్ష్మి, ఎమ్ రంగమ్మ, కె సీతమ్మ, వెంకటలక్ష్మి, రజిత, వంగా రమేష్, మసనం శరత్, బూసి శ్రీను, కరుకుల సతీష్, చిన్న పండు, గోవిందరావు, మాదిరాజు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న

**టిపిపిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు**



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** హైదరాబాద్ గాంధీ భవన్ లో సోమవారం టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్ష సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ సమక్షంలో బీఎల్ఏ ల నియామకం, మండల, జిల్లా కమిటీల ఏర్పాటుపై సమీక్ష నిర్వహించారు.

## భద్రాద్రిలో ఇంధన సంక్షోభం తీవ్రండ

**బంకుల వద్ద "నో స్టాక్" బోర్డు,**

**బ్లాక్ మార్కెట్‌లో ఆకాశాన్ని తాకుతున్న ధరలు**






**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంధన కొరత రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా అనేక పెట్రోల్ బంకుల వద్ద "నో పెట్రోల్, నో డీజిల్" బోర్డు దర్శనమిస్తున్నాయి. ఇంధనం అందుబాటులో లేక వాహనదారులు, రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతిరోజూ ఉదయం నుంచే బంకుల వద్ద వాహనాల క్యూలు కిలోమీటర్ల మేరకు నిలుస్తున్నాయి. గంటల తరబడి వేచి ఉన్నా చాలాసార్లు ఇంధనం దొరకక నిరాశతో వెనుదిరిగే పరిస్థితి నెలకొంది. అత్యవసర సేవలకైనా ఇంధనం లభించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అంబులెన్సులు, పాలు సరఫరా వాహనాలు, సరుకు రవాణా వాహనాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో బంకులు పూర్తిగా మూతపడగా, మరికొన్ని చోట్ల పరిమిత పరిమాణంలో మాత్రమే ఇంధనం విక్రయిస్తున్నారు. సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని బంకు నిర్వాహకులు చెబుతున్నారు. మరోవైపు, సరఫరాలో అంతరాయం, రవాణా సమస్యలు, డిమాండ్ పెరగడం వంటి కారణాలు కూడా ఈ సంక్షోభానికి దారితీసినట్టు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, కొరతను ఆసరాగా చేసుకుని బ్లాక్ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సాధారణ ధర కంటే చాలా ఎక్కువకు లీటరు ఇంధనం విక్రయిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది మధ్యవర్తులు ఇంధనాన్ని నిల్వ చేసి అక్రమంగా విక్రయిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఇంధనం కొరత కారణంగా రోజువారీ జీవన విధానం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఉద్యోగాలకు వెళ్లే వారు, విద్యార్థులు, రైతులు, చిన్న వ్యాపారులు రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్లకు సరుకు రవాణా తగ్గిపోవడంతో వ్యాపారాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లాకు తగినంత ఇంధన సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే జిల్లాలో రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నగరంపల్లిలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించిన సర్పంచ్



**పెద్దపల్లి, మంథని, జఏప్రిల్ 27 (వార్త సంధ్య ) :** మంథని మండలంలోని నగరంపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ నాసరి లత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోరెడ్డి ప్రసన్న, వార్డ్ మెంబర్ కన్నూరి స్నేహ, నవండ్ల సదానందం, గడ్డం సరోజన మరియు అంగన్వాడి టీచర్ భాగ్య ,గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవోతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో పరిష్కారం అందించేలా చర్యలు పూర్తి చేయాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు :**

దుమ్ముగూడెం మండలం చిన్న కమలాపురం గ్రామానికి చెందిన పూనెం ముత్తయ్య తన తండ్రి పేరుమీద ఉన్న పట్టాదారు భూమిలో 5.48 సెంట్లు తన పేరుమీదకు మార్పిడి చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. చలాన్ కట్టినప్పటికీ పట్టా మంజూరు కాలేదని చేసిన దరఖాస్తు పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత సి సెక్షన్ సూపరింటెండెంట్‌కు ఎండార్స్ చేశారు.

పాల్వంచ 44వ డివిజన్ గాంధీనగర్‌కు చెందిన వీరమల్ల దుర్గారాణి ఇంటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, తాను డిగ్రీ (దీ.ూా), ఐటీఐ పూర్తి చేసిన నేపథ్యంలో ఉపాధి కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కృష్ణ తన ఆధీనంలో ఉన్న 8 ఎకరాల భూమిలో 2016లో 6 ఎకరాలు, ఇటీవల మిగిలిన 2 ఎకరాలు ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని, జీవనాధారం కోల్పోయానని వాపోయారు. తనకు భూమి తిరిగి ఇవ్వాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి పాల్వంచ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఖీణూ)కు ఎండార్స్ చేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన నొల్లి గోవిందమ్మ (భర్త: నొల్లి ప్రసాద్) గత 25 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, ఇప్పటివరకు సొంత ఇల్లు లభించలేదని తెలిపారు. తన భర్త 89% అంగవైకల్యంతో బాధపడుతున్న నేపథ్యంలో గృహం మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి హౌసింగ్ పీడీకి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం విద్యానగర్ కాలనీ 5వ వార్డుకు చెందిన లంక లీలా వితంతు పెన్షన్ కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వెరిఫికేషన్ పూర్తయ్యినా ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొంటూ త్వరగా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరిన దరఖాస్తును కలెక్టర్ తగు చర్యల నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రపురిలో ఘనంగా విరాట్ హిందు సమ్మేళనం భారీ బైక్ ర్యాలీ

**హిందూ సమాజం సంఘటితం కావాలి**



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 27 (వార్త సంధ్య) :** మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం వేదికగా సోమవారం సాయంత్రం మంథని పట్టణంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా సాగింది. పాత పెట్రోల్ బంక్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో వందకు పైగా బైక్‌లపై హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేసరి ధ్వజాలతో, 'జై శ్రీరామ్' నినాదాలతో మంథని పురవీధులు మారుమోగాయి. హిందుత్వమే మన ఊపిరి: కెక్కర్ల అనిల్ ఈ సందర్భంగా కెక్కర్ల అనిల్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. హిందువులు సంఘటితంగా లేకపోవడం వల్లే, నాస్తికుల పేరుతో కొందరు హిందూ ధర్మాన్ని, పవిత్ర గ్రంథాలను విమర్శించే సాహసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "మనం కేవలం పుట్టుకతో హిందువులుగా ఉంటే సరిపోదు, ప్రతి హిందువులో హిందుత్వ భావజాలం ఉండాలి. హిందుత్వ వాదులుగా మేల్కొన్నప్పుడే ధర్మాన్ని రక్షించుకోగలం. హిందువులందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకే ఈ విరాట్ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నాం." అని ఆయన పేర్కొన్నారు.

**29న భారీ బహిరంగ సభ :** ఈ నెల 29న మంథని కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించబోయే "విరాట్ హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి హిందూ బంధువులందరూ వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం సభ్యులు గర్రెపెల్లి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్, కనుకుంట్ల స్వామి ,తూర్పాటి రాము, తోండ్ల సంతోష్, బొడ్డు సతీష్, మాడిశెట్టి సుదర్శన్, కొమురవెల్లి హరీష్, మాడిశెట్టి సురేందర్, చొప్పర రమేష్, కొండ తిరుపతి, రొడ్డ రాజేశ్వర్ రావు,దువ్వ తిరుపతయ్య చిలువేరి సతీష్, నాంపల్లి రమేష్ మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం లో బెల్ట్ షాపుల బీభత్సం

**అధిక ధరలకు మద్యం విక్రయాలు...**

**అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు రూపం**

**అధికారులకు చేరుతున్న మామూళ్లు ఎంత .... ?**

**వార్త రాస్తా అన్ని విలేకరులకు బెదిరింపులు...!**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (వార్త సంధ్య):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బెల్ట్ షాపులు విస్తృతంగా పెరిగిపోతూ నియంత్రణ తప్పుతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రం కొత్తగూడెం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అక్రమ బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి. ప్రతి చిన్న దుకాణంలోనూ మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా, ఇష్టానుసారంగా అధిక రేట్లకు మద్యం విక్రయిస్తున్నారని స్థానికులు



ఆరోపిస్తున్నారు. సాధారణంగా వైన్స్ షాపుల్లో లభించాల్సిన మద్యం, మధ్యవర్తుల ద్వారా బెల్ట్ షాపులకు మళ్లించి ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం మొత్తం ఒక సిండికేట్‌గా నడుస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల పెరుగుదలతో యువతపై దుష్ప్రభావం పెరుగుతోందని, గ్రామాలు, పట్టణాల్లో శాంతిభద్రతల పరిస్థితి దెబ్బతింటోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మహిళలు, కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో సామాజిక సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్, పోలీసు శాఖలు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. "నిమ్మకు నీరెత్తినట్టు" వ్యవహరిస్తూ అక్రమ వ్యాపారాలను చూసి చూడనట్లు ఉన్నారని ఆరోపిస్తున్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయంపై స్పందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు కఠినంగా వ్యవహరించి బెల్ట్ షాపులపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని, అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ధరలు నియంత్రించి, చట్టబద్ధమైన మార్గాల్లోనే విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేకపోతే ఈ పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## నీలౌఫర్ ఆసుపత్రిలో మూల్యాంకన కేంద్రం ప్రారంభం



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 27 :** తెలంగాణలో మహిళలు మరియు పిల్లల కోసం ప్రముఖ ప్రభుత్వ వైద్య సంస్థ అయిన నీలౌఫర్ ఆసుపత్రి నేడు మూల్యాంకన కేంద్రాన్ని ప్రారంభించి మరో మైలురాయిని చేరుకుంది. ఈ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి దివ్య దేవరాజన్, ఐఏఎస్, , సీఈఓ తెలంగాణ; శ్రీ జితేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), హైదరాబాద్ జిల్లా; శ్రీ సాయి కిషోర్, మేనేజింగ్ డైరెక్టర్, పాల్గొన్నారు. నీలౌఫర్ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం




నిర్వహించబడింది: డా. జి. విజయ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్; డా. కె. ఆనంద్, సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ; శ్రీమతి సుధా చంద్రిక, అసిస్టెంట్ డైరెక్టర్; డా. సిహెచ్ నాగ జ్యోతి; మరియు డా. హృషికేశ్, ప్రొఫెసర్ ఆఫ్ పీడియాట్రిక్ సైకియాట్రీ. పిల్లలకు అనుకూలమైన ఈ కేంద్రాన్ని పూర్తిగా నవీకరించి ఏర్పాటు చేయడంలో వారి కృషి కీలకం. కేంద్రం గురించి నీలౌఫర్ ఆసుపత్రిలిలో ఏర్పాటు చేసిన ఈ నూతన కేంద్రం ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఏ ఎస్ డి స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబిలిటీ కోసం మూల్యాంకన సేవలను అందిస్తుంది. దివ్యాంగులైన పిల్లలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మూల్యాంకనం పొందేందుకు ఇది గౌరవప్రదమైన, సకల సౌకర్యాలతో కూడిన ప్రదేశంగా రూపొందించబడింది. యు డి ఐడి పోర్టల్‌కు మారిన తర్వాత, లినీలౌఫర్ ఆసుపత్రిలిలోని ఈ కేంద్రం బివికలాంగుల హక్కుల చట్టం, 2016 బి కింద పేర్కొన్న మొత్తం 21 రకాల వైకల్యాలకు ధ్రువపత్రాలను జారీ చేస్తుంది. ఇందులో ఆటిజం, సెరిబ్రల్ పాల్సి, రక్త సంబంధిత రుగ్మతలు, పార్కిన్సన్స్ వ్యాధి, మస్క్యులర్ డిస్ట్రోఫీ తదితరాలు ఉన్నాయి.

### ముందుకు వెళ్లే మార్గం

ఏ ఎస్ డికేసులు పెరుగుతున్న నేపథ్యంలో, విద్య, థెరపీ మరియు సహాయ సేవలను పొందేందుకు ముందస్తు గుర్తింపు ధ్రువీకరణ కీలకం. ఈ విషయంలో నీలౌఫర్ ఆసుపత్రి కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఏ ఎస్ డి అవగాహన మరియు మూల్యాంకన సామర్థ్యాన్ని విస్తరించేందుకు రోడ్‌మ్యాప్ రూపొందించబడింది. ఆర్ పి డబ్ల్యు డి చట్టం, 2016 కింద ధ్రువీకరణను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, పీడియాట్రీషియన్లు, ఏఎన్ఎంలు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించబడుతుంది.

### సకాలంలో సేవలకు కట్టుబడి

నీలౌఫర్ ఆసుపత్రిలిలోని కేంద్రంతో సహా మూల్యాంకన కేంద్రాల ద్వారా, అర్హత కలిగిన ప్రతి దివ్యాంగ చిన్నారికి 2026 జూన్ నుండి 90 రోజులలోపు కార్డు అందించబడుతుంది. కేవలం నిజమైన లబ్ధిదారులకే ధ్రువపత్రాలు అందేలా 2026 మే నుండి సామాజిక తనిఖీ వ్యవస్థ అమలు చేయబడుతుంది. నీలౌఫర్ ఆసుపత్రి మూల్యాంకన కేంద్రంలిలో జరిగే ప్రతి మూల్యాంకనం, జారీ చేసే ప్రతి కార్డు ఒక వ్యక్తి గౌరవంగా, అవకాశాలతో, సమ్మిళితంగా జీవించే హక్కును పునరుద్ధరిస్తుంది.

# భార్యను చంపి.. భర్త మిస్సింగ్ డ్రామా.. లేఖతో గుట్టురట్టు!

**భార్యను హత్య చేసి మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చిన భర్త**

**నిందితుడు రాసిన లేఖతో కేసును ఛేదించిన పోలీసులు**

**పాడుబడిన ఇంట్లోని చెక్క పెట్టెలో మహిళ మృతదేహం**

**వివాహేతర సంబంధం అనుమానంతోనే హత్య జరిగినట్టు అనుమానం**

**పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసుల గాలింపు**

గుజరాత్‌లోని సూరత్‌లో ఒళ్లు గగుర్పొడిచే ఘోరం వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యను అత్యంత కిరాతకంగా హత్య చేసి, ఏమీ తెలియనట్టు ఆమె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసి నాటకమాడాడో భర్త. అయితే, నిందితుడు రాసిన ఒకే ఒక్క లేఖ అతడి నేరాన్ని ప్రపంచానికి తెలియజేసింది.సూరత్‌కు చెందిన 40 ఏళ్ల విశాల్ సాల్వి, తన భార్య శిల్పా సాల్వి (39) నాలుగు రోజుల నుంచి కనిపించడం లేదంటూ పోలీసులను ఆశ్రయించాడు. వృత్తిరీత్యా డైటీషియన్ అయిన శిల్ప కోసం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, వారి ఇంట్లో లభించిన చేతిరాత లేఖతో కేసు అనూహ్య మలుపు తిరిగింది.విశాల్ రాసిన ఆ లేఖ వారి మైనర్ కుమారుడికి దొరికింది. అందులో "తాను పెద్ద తప్పు చేశానని, శిల్ప ఇక బతికి లేదు" అని రాసి ఉండటంతో పోలీసులు దీనిని హత్య కేసుగా నిర్ధారించుకున్నారు. వెంటనే దర్యాప్తును వేగవంతం చేసి, సలబత్‌పురా పోలీస్ స్టేషన్ పరిధిలోని నిందితుడికి చెందిన పాడుబడిన ఇంటిని గుర్తించారు.తాళం పగలగొట్టి లోపలికి వెళ్లగా ఓ మూలన ఉన్న చెక్క పెట్టె నుంచి తీవ్ర దుర్వాసన రావడం గమనించారు. పెట్టెను తెరిచి చూడగా, అందులో పచ్చి సిమెంట్‌తో కప్పి ఉన్న స్థితిలో కుళ్లిపోయిన శిల్ప మృతదేహం బయటపడింది. భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేయడానికి నాలుగు, ఐదు రోజుల ముందే ఈ హత్య జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు.భార్యాభర్తల మధ్య కొంతకాలంగా విభేదాలు ఉన్నాయని, భార్యకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతోనే విశాల్ ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నిందితుడు విశాల్ పరారీలో ఉండగా, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలు అతని కోసం ముమ్మరంగా గాలిస్తున్నాయి.



# శేషాచలం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం

**అదుపులోకి తెచ్చిన అధికారులు**

**జీవకోన సమీపంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం దగ్ధం**

**అదుపులోకి తెచ్చిన అటవీ, టీటీడీ, అగ్నిమాపక శాఖల సిబ్బంది**

**అధిక ఉష్ణోగ్రతల వల్లా?, ఆకతాయిల పనా అనే కోణంలో అధికారుల విచారణ**

**ఎర్రచందనం గిడ్డంగులకు ముప్పు లేకుండా చర్యలు**



పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి సమీపంలోని శేషాచలం అటవీ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జీవకోన అటవీ రేంజ్‌లోని మొండోడికోన ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అవి ఉధృతంగా మారి, నగరం నుంచి కూడా దట్టమైన పొగ, అగ్నికీలలు కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ, టీటీడీ, అగ్నిమాపక శాఖలకు చెందిన సుమారు 50 మంది సిబ్బంది రంగంలోకి దిగారు. ఫైర్ లైన్లు ఏర్పాటు చేసి, ఫైర్ బీటర్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో సుమారు 2 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం కాలిపోయిందని, విలువైన వృక్షసంపద, వనమూలికలు అగ్నికి ఆహుతయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మంటల ధాటికి వన్యప్రాణులు భయంతో పరుగులు తీశాయి.ప్రమాదానికి కచ్చితమైన కారణాలపై జిల్లా అటవీ అధికారి వి.సాయిబాబా ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండిపోయిన గడ్డి అంటుకుందా, లేక ఎవరైనా ఆకతాయిలు నిప్పు పెట్టారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని డీఎఫ్‌వో తెలిపారు. ఎర్రచందనం గిడ్డంగులు సమీపంలో ఉండటంతో ఆ ప్రాంతానికి మంటలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేశారు.

# అమెరికాలో ఆకాశాన్నంటిన ధరలు

**జనం బతుకు బండి లాగలేక విలవిల**

**అమెరికాలో నిత్యావసరాల ధరలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు**

**కొత్త టారిఫ్‌లు, యుద్ధంతో పెరిగిన ఇంధన ధరలే ప్రధాన కారణం**

**ఖర్చులు పెరిగి ఆహారం కూడా తగ్గించుకుంటున్న సామాన్యులు**

**కుటుంబాలపై ఏటా 1200 డాలర్ల అదనపు భారం పడొచ్చన్న నిపుణులు**

**ధరల పెరుగుదల కొనసాగితే వడ్డీ రేట్లు తగ్గవన్న ఫెడరల్ రిజర్వ్**



అమెరికాలో సామాన్య ప్రజలు నిత్యావసరాల ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిరాణా సరుకులు, గ్యాసోలిన్ (పెట్రోల్), విద్యుత్ వంటి యుటిలిటీ బిల్లుల ధరలు ఆకాశాన్నంటడంతో వారి జీవనం కష్టతరంగా మారింది. అమెరికా ప్రభుత్వం కొత్తగా విధించిన టారిఫ్‌లు, మరోవైపు పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఇంధన ధరలు.. ఈ రెండు అంశాలు కలిసి సామాన్యుడిపై పెను భారం మోపుతున్నాయని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు. ఈ పరిస్థితి ఆర్థిక వృద్ధికి సైతం గండికొట్టే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ఈ ధరల పెరుగుదల ప్రభావం తమపై ఎలా ఉందో కొందరు అమెరికన్లు జిన్హువా న్యూస్ ఏజెన్సీతో పంచుకున్నారు. "నమ్మకద్రోహంగా అనిపిస్తోంది. మా జీవితాలు బాగు చేస్తారని ట్రంప్‌కు ఓటేశాను" అని కాలిఫోర్నియాకు చెందిన 66 ఏళ్ల కేటీ పెర్రీ ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనంతో పనిచేస్తున్న ఆమె, తన మనవడితో కలిసి జీవిస్తున్నారు. ట్రంప్ అధికారంలోకి రాకముందు తన నెలవారీ ఖర్చులు 2,300 డాలర్లు (రూ. 2,16,704) ఉండేవని, ఇప్పుడు అవి 2,500 డాలర్లు (రూ. 2,35,548) దాటాయని, దీంతో కుటుంబాన్ని పోషించడం భారంగా మారిందని ఆమె వాపోయారు.లాస్ ఏంజెలెస్‌కు చెందిన 34 ఏళ్ల క్రిస్టియన్ డెవిటో కూడా ఇదే రకమైన ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు నెలల్లో తన నెలవారీ బిల్లులు 15 శాతం పెరిగాయని తెలిపారు. "ప్రయాణ ఖర్చులు వారానికి 50 నుంచి 70 డాలర్లకి పెరిగాయి. ఇప్పుడు ఆహారం కూడా తగ్గించుకోవాల్సి వస్తోంది" అని ఆయన అన్నారు. ప్రభుత్వ గణాంకాలు కూడా ఈ ఆందోళనలను బలపరుస్తున్నాయి. యూఎస్ బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ ప్రకారం మార్చిలో ఇంధన ధరలు 10.9% పెరగ్గా, గ్యాసోలిన్ ధరలు ఏకంగా 21.2% పెరిగాయి.టారిఫ్‌ల వల్ల వినియోగదారులపై పడే భారం దాదాపు సమానంగా ఉంటుందని ఫెడరల్ రిజర్వ్ పరిశోధనలో తేలింది. పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ అంచనా ప్రకారం కెనడా, మెక్సికో, చైనా నుంచి దిగుమతులపై విధించిన టారిఫ్‌ల వల్ల సగటు అమెరికన్ కుటుంబంపై ఏటా 1200 డాలర్ల (రూ. 1,13,063) అదనపు భారం పడుతుంది. ధరల ఒత్తిడి కొనసాగితే, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి వడ్డీ రేట్లను ఎక్కువ కాలం పాటు అధికంగానే ఉంచుతామని ఫెడరల్ రిజర్వ్ ఇప్పటికే సంకేతాలిచ్చింది. ఇది క్రెడిట్ కార్డులు, ఆటో లోన్‌లపై భారాన్ని మరింత పెంచుతుంది. "త్వరలోనే మంచి వార్త వస్తుందని ఆశిస్తున్నాను. ఇలాంటి మరో ఏడాదిని మేము తట్టుకోలేము" అని కేటీ పెర్రీ తన నిస్సహాయతను వ్యక్తం చేశారు.

# భువనేశ్వర్‌లో దారుణం
# ఎంబీఏ విద్యార్థినిపై కిరాణా వ్యాపారి అత్యాచారం

**సరుకులు డెలివరీ చేసేందుకు వచ్చిన కిరాణా వ్యాపారి ఘాతుకం**

**బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలు సేకరించిన అధికారులు**



భువనేశ్వర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఎంబీఏ చదువుతున్న ఓ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన కిరాణా దుకాణదారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌కు చెందిన 20 ఏళ్ల యువతి స్థానికంగా ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఓ అద్దె ఇంట్లో ఉంటోంది.శుక్రవారం రాత్రి ఆమె రూమ్‌మేట్ ఊర్లో లేని సమయంలో ఈ ఘటన జరిగింది. బాధితురాలు దగ్గరలోని కిరాణా షాపు నుంచి కొన్ని సరుకులు ఆర్డర్ చేసింది. సరుకులు డెలివరీ చేసేందుకు వచ్చిన నిందితుడు ఇంట్లో ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించి అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ ఘటనపై బాధితురాలు శనివారం ఇన్ఫో వ్యాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు వెంటనే స్పందించి, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 64(1), 62 కింద కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్, ఇతర పక్కా ఆధారాలు సేకరించిన తర్వాత నిందితుడిని ఆదివారం అరెస్ట్ చేశారు. బాధితురాలి వాంగ్మూలాన్ని మేజిస్ట్రేట్ ముందు నమోదు చేసి, వైద్య పరీక్షలు కూడా పూర్తి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.. 'ఎక్స్' వేదికగా కేటీఆర్, హరీశ్ రావు ట్వీట్

**బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు.. ఒక విప్లవమన్న కేటీఆర్**

**నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని వ్యాఖ్య**

**తెలంగాణ జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిందన్న హరీశ్ రావు**



బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదని, ఇది ఒక విప్లవమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా ఈరోజుతో పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని తెలిపారు. స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం రెపరెపలాడుతూసిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకను జరుపుకుంటున్న సన్నివేశం ఇది అని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల మైలురాయిని అధిగమించిన మహోజ్వల లాంగ్ మార్చ్ అని తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు, నాయకులకు, ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిన ప్రపంచానికి అందించింది: హరీశ్ రావుబీఆర్ఎస్ పార్టీ తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కవితారూపంలో పార్టీ గురించి ట్వీట్ చేశారు."నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక,సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక,పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక,తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక,ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజా ఉద్యమ పతాక.. భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు" అంటూ రాసుకొచ్చారు.పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ, ప్రజల గుండెల్లో 'రేవంత్ పోవాలి, కేసీఆర్ రావాలి' అనే నినాదం మార్మోగుతుందని పేర్కొన్నారు. సంక్షేమం అడుగంటి, అభివృద్ధి నిలిచిపోయి, అరాచకం తాండవం చేస్తున్న కాలంలో అదే నినాదం వినిపిస్తోందని అన్నారు.ఉద్యమంలోనైనా, అధికారంలోనైనా, ప్రతిపక్షంలోనైనా ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడి, తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్న పార్టీ మన బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. పోరాటాల పునాది మీద పుట్టి, ప్రజల విశ్వాసంతో ఎదిగి, ప్రతి గుండెలో నాటుకుపోయిన గులాబీ శక్తియే బీఆర్ఎస్ అన్నారు. గులాబీ జెండా సగర్వంగా ఎగిరే రోజు ఎంతో దూరంలో లేదని తెలిపారు. నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు ఎంతో దూరంలో లేదని హరీశ్ రావు పేర్కొన్నారు.

# ఎక్సైజ్ కేసులో కీలక మలుపు

**విచారణను బహిష్కరించిన కేజ్రీవాల్**

**హైకోర్టు విచారణకు హాజరుకాబోనని జడ్జికి లేఖ రాసిన కేజ్రీవాల్**

**న్యాయంపై నమ్మకం పోయిందని, సత్యాగ్రహ మార్గాన్ని ఎంచుకున్నానని వెల్లడి**

**వ్యక్తిగతంగా కానీ, లాయర్ ద్వారా కానీ విచారణకు రాబోనున్న 'ఆప్' చీఫ్**

**జడ్జిని మార్చాలన్న తన అభ్యర్థనను గతంలో కోర్టు తోసిపుచ్చిందని వెల్లడి**

**జస్టిస్ స్వర్ణకాంత నిర్ణయంపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తానని ప్రకటన**



ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో జరుగుతున్న విచారణకు తాను వ్యక్తిగతంగా గానీ, తన లాయర్ ద్వారా గానీ హాజరుకాబోనని స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం విచారణ జరుపుతున్న జస్టిస్ స్వర్ణకాంత శర్మకు ఆయన నేరుగా లేఖ రాశారు."జస్టిస్ స్వర్ణకాంత గారి నుంచి నాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోయింది. అందుకే నేను మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నాను" అని కేజ్రీవాల్ తన లేఖలో పేర్కొన్నారు. తన అంతరాత్మను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నానని, జస్టిస్ స్వర్ణకాంత నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసే హక్కును వినియోగించుకుంటానని ఆయన తెలిపారు.గతంలో ఇదే కేసు విచారణ నుంచి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తప్పుకోవాలని కోరుతూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె విచారణలో నిష్పక్షపాతంగా వ్యవహరించరనే అనుమానం తనకు ఉందని ఆరోపించారు. అయితే, ఈ పిటిషన్‌ను జస్టిస్ శర్మ కొట్టివేశారు. నిరాధారమైన ఆరోపణలు, ఊహాజనిత అనుమానాలతో జడ్జిని మార్చలేమని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రయత్నాలు న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. తన కుటుంబ సభ్యుల వృత్తిని ప్రస్తావిస్తూ చేసిన ఆరోపణలను కూడా ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలోనే కేజ్రీవాల్ తాజాగా విచారణకు హాజరుకాకూడదని నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఏపీ-ఒడిశా సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తత

**ఒడిశా అధికారులపై మంత్రి సంధ్యారాణి ఫైర్**

**ఏపీ-ఒడిశా సరిహద్దులోని కొఠియాలో జనగణన విషయంలో వివాదం**

**ఒడిశా అధికారులకు సహకరించని ఇద్దరు స్థానిక గిరిజనుల అరెస్ట్**

**ఒడిశా అధికారుల తీరుపై ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం**

**అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

**సీఎం చంద్రబాబు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని మంత్రి వెల్లడి**




ఆంధ్రప్రదేశ్-ఒడిశా రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా నలుగుతున్న కొఠియా గ్రామాల వివాదం మరోసారి భగ్గుమంది. జనగణన సేకరణ కోసం వచ్చిన ఒడిశా అధికారుల చర్యలతో సరిహద్దులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనలో ఇద్దరు స్థానిక గిరిజనులను ఒడిశా పోలీసులు అరెస్ట్ చేయడంతో వివాదం మరింత ముదిరింది.వివరాల్లోకి వెళితే... పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం గంజాయిభద్ర పంచాయతీ పరిధిలోని ఎగువశెంబి గ్రామంలో ఒడిశా అధికారులు శనివారం జనగణన చేపట్టేందుకు ప్రయత్నించారు. అయితే, అక్కడి గిరిజనులు తాము ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారమని, ఒడిశా అధికారులకు ఎలాంటి వివరాలు ఇవ్వబోమని స్పష్టం చేశారు. తమ వివరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే నమోదు చేసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ క్రమంలో ఒడిశా అధికారుల చర్యలను వ్యతిరేకించిన తాడంగి చిరంజీవి, తాడంగి పిలుకులు అనే ఇద్దరు స్థానికులపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఒడిశా పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని తమ రాష్ట్రానికి తరలించారు. ఈ విషయం తెలియగానే ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో స్పందించారు.ఒడిశా అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దులోని 21 గ్రామాల్లో ఒడిశా పోలీసులు తరచూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ప్రతి పౌరుడికి నచ్చిన చోట జీవించే హక్కు ఉందని, అమాయక గిరిజనులను బెదిరించి, అరెస్టులు చేయడం సరికాదని అన్నారు. న్యాయస్థానం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం దారుణమని విమర్శించారు. ఏపీ భూభాగంలోకి వచ్చి ఒడిశా అధికారులు పెత్తనం చేయడం, దౌర్జన్యానికి పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన ఇద్దరినీ తక్షణమే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాజా ఘటనతో కొఠియా వివాదం మరోసారి తెరపైకి రాగా, ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# బంగారం ధరలు పెరిగాయి

### ఈ రోజు పసిడి రేటు పెరిగి ఎంత పలుకుతుందంటే



పశ్చిమాసియాలో రాజకున్న ఆగ్రహజ్వాలలు ఇప్పట్లో చల్లారే పరిస్థితులు కనపడటం లేదు. దీని ప్రభావం బంగారం ధరల మీద పడుతోంది. అంతర్జాతీయంగా బులియన్ మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోనవతుతోంది. అమెరికా-ఇరాన్ యుద్ధంతో నెలకున్న ఆందోళనకర పరిస్థితులు మార్కెట్లను తీవ్ర ఒత్తిడిలోకి నెడుతున్నాయి. పెట్టుబడిదారులు వణికిపోతున్నారు. తాజాగా బంగారం ధరలు పైకి ఎగబాకాయి. గత కొద్ది రోజుల నుంచి తగ్గుముఖం పడుతూ వచ్చిన ధరలు ఈ రోజు మళీ పెరిగాయి. ఏప్రిల్ 27, సోమవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము +శీశ్రీస ధర రూ.38 పెరిగి రూ.15,442 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.35 పెరిగి రూ.14,155 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.29 పెరిగి రూ.11,582 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.3,800 పెరిగి రూ.15,44,200 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.3,500 పెరిగి రూ. 14,15,500 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.2,900 పెరిగి రూ.11,58,200 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,55,240 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,42,300 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,18,700 గా నమోదైంది. ాశ్రీంశీ =ఖుఀ బంగారం, వెండి కొనుగోలుపై పెట్టుబడిదారులకు కీలక సూచన.. అప్పటివరకు కొనడం వాయిదా వేసుకోమంటున్న బులియన్ నిపుణులు ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,54,570 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,41,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,15,870 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,54,470 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,41,600 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,15,870 గా నమోదైంది. మీ ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి తెలుసుకోవచ్చు బెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,54,420 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.350 పెరిగి రూ.1,41,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.290 పెరిగి రూ.1,15,820 గా నమోదైంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# వాహనదారులకు బిగ్ అలర్ట్!



### ఆ ఫ్లైఓవర్ క్లోజ్! అటు వెళ్తే ఇరుక్కుపోయినట్టే!

భాగ్యనగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఉప్పల్ రింగ్ రోడ్డు ఒకటి. మీరు గనుక ఈ రూట్‌లో రెగ్యులర్‌గా ప్రయాణించే వారైతే మీకు ఒక ముఖ్యమైన అలర్ట్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వేగం పెరగడంతో, అధికారులు రింగ్ రోడ్డును తాత్కాలికంగా మూసివేశారు. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు కొత్త రూట్ మ్యాప్‌ను ప్రకటించారు. హైదరాబాద్ లో ఇప్పటికే పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలకు తోడు, ఈ పనులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బస్సు ప్రయాణికులకు గమనిక సాధారణంగా ఉప్పల్ రింగ్ రోడ్డు బస్టాండ్ దగ్గర హన్మకొండ, వరంగల్ వైపు వెళ్లే బస్సులు ఆగుతుంటాయి. అయితే ఇప్పుడు ఆ బస్టాండ్‌ను నల్లచెరువు సమీపంలోని తాత్కాలిక స్టాప్‌కు మార్చారు. అంటే మీరు వరంగల్ హైవే వైపు వెళ్లాలంటే ఇకపై పాత రింగ్ రోడ్డు దగ్గర కాకుండా, అధికారులు సూచించిన కొత్త ప్రదేశానికి చేరుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల చాలామంది ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నారు. ఎటు నుంచి ఎటు వెళ్ళాలి (కొత్త రూట్ మ్యాప్) ట్రాఫిక్ మళ్లింపులు ఇలా ఉన్నాయి.. బోడుప్పల్ వైపు నుంచి వచ్చే వారు: ఏషియన్ థియేటర్ జంక్షన్ నుంచి భాగ్యత్ లేఅవుట్ మీదుగా నాగోల్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. సికింద్రాబాద్ నుంచి వరంగల్ వెళ్లే భారీ వాహనాలు: హబ్సిగూడ నుంచి నాచారం మీదుగా చెంగిచెర్ల వెళ్ళి, అక్కడ నేషనల్ హైవేను కలవాలి. చిన్న వాహనాలు (కార్లు, బైకులు): లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక ఉన్న మార్గం ద్వారా హైవేకి చేరుకోవచ్చు. ఎందుకు ఈ పనులు? హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి ప్రభుత్వం ఉప్పల్ – నారపల్లి మధ్య భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తోంది. దాదాపు 6.2 కిలోమీటర్ల మేర సాగే ఈ ఫ్లైఓవర్ పూర్తయితే, ఉప్పల్ జంక్షన్ వద్ద గంటల తరబడి వేచి ఉండే పని తప్పుతుంది. అయితే, స్థల సేకరణ , ఇతర సాంకేతిక కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే చాలా ఆలస్యమైంది. తాజా పనుల వల్లనైనా ఈ ప్రాజెక్ట్ త్వరగా పూర్తవుతుందని నగరవాసులు ఆశిస్తున్నారు. జనం గుండెల్లో రైళ్లు.. ఎంత కాలం ఈ తిప్పలు? ఉప్పల్ రూట్‌లో నిత్యం ప్రయాణించే ఐటీ ఉద్యోగులు, వ్యాపారులు ఈ వార్తతో ఆందోళన చెందుతున్నారు. అధికారులు రోడ్లు మూసివేసి, మళ్లింపులు అయితే విధించారు కానీ, ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయనే దానిపై స్పష్టమైన క్లారిటీ ఇవ్వలేదు. మెట్రో స్టేషన్, బస్టాండ్ , నేషనల్ హైవే కలయికలో ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు ఒక 'ట్రాఫిక్ గందరగోళం'లా మారింది. వరంగల్ హైవేపై ప్రయాణించే వారు కనీసం గంట సమయాన్ని ముందే ప్లాన్ చేసుకోవడం మంచిది.

# తెలంగాణలో పెరగనున్న భూముల ధరలు

### పాత రేట్లకే రిజిస్ట్రేషన్ పూర్తి చేసే ఛాన్స్!

తెలంగాణలో మే నెల ప్రారంభం నుంచి భూముల మార్కెట్ విలువలు పెరగనున్నాయి. ఈ నిర్ణయంతో ఇళ్లు, స్థలాలు కొనేవారిపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం మరింత పడనుంది. కొత్త ధరలు అమల్లోకి రాకముందే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని జనం రిజిస్ట్రేషన్ ఆఫీసులకు క్యూ కడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూములకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం ఈ మార్పులు చేస్తోంది. హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల సందడి నెలకొంది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , ఎల్బీ నగర్ పరిసరాల్లో కొనుగోలుదారులు చాలా వేగంగా అడుగులు వేస్తున్నారు. డెడ్‌లైన్ లోపే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగించి, పాత ఛార్జీలకే పని పూర్తి చేసుకోవాలని చూస్తున్నారు. పెరగబోయే పన్నుల భారం నుంచి తప్పించుకునేందుకు ఇన్వెస్టర్లు ముందే పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. మార్కెట్ విలువల పెంపుతో ప్రభావం ఇలా.. ఈ ధరల సవరణ నగరం అంతటా ప్రభావం చూపనుంది. ఉదాహరణకు, కోటి రూపాయల విలువైన ప్రాపర్టీపై రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెరిగే అవకాశం ఉంది. పెంపు ఎంత శాతం ఉండాలనే దానిపై అధికారులు తుది కసరత్తు చేస్తున్నారు. మార్కెట్ విలువలను అసలు లావాదేవీల ధరలకు దగ్గరగా తీసుకురావడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ఆస్తి విలువ ప్రస్తుత ఛార్జీలు కొత్త ఛార్జీలు (అంచనా) 50 లక్షలు 3.75 లక్షలు 4.25 లక్షలు 1 కోటి 7.50 లక్షలు 8.50 లక్షలు పరిసరాల్లో మార్కెట్ విలువల ట్రెండ్ కోకాపేట్, నార్సింగి వంటి ప్రాంతాల్లో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ లావాదేవీలు జోరుగా సాగుతున్నాయి. ఈ ఏరియాల్లో అభివృద్ధి వేగంగా ఉండటంతో ధరల పెంపు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉన్న జోన్లలో మార్కెట్ విలువను 20 శాతం వరకు పెంచే యోచనలో అధికారులు ఉన్నారు. మే నెల గడువు లోపే డీల్స్ క్లోజ్ చేసుకుంటే కొనుగోలుదారులకు భారీగా డబ్బు ఆదా అవుతుంది. చివరి నిమిషంలో రద్దీని తట్టుకోవడానికి కొనుగోలుదారులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవడం ఉత్తమం. ముందుగా దరఖాస్తు చేసుకుంటే కొన్ని ఆఫీసుల్లో అదే రోజు అపాయింట్‌మెంట్ దొరికే వెసులుబాటు ఉంది. డాక్యుమెంట్లు ముందే సిద్ధం చేసుకుంటే రిజిస్ట్రేషన్ సమయంలో జాప్యం ఉండదు. రిజిస్ట్రేషన్ సాఫ్ట్‌వేర్‌లో ధరలు అప్‌డేట్ కాకముందే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవడం మేలు. గడువు దగ్గరపడుతుండటంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఫుల్




బిజీగా మారింది. ఈ వారంలోనే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకునే వారు అదనపు ఛార్జీల భారం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొత్త ఇల్లు కొనే కుటుంబాలకు ఇది మంచి ఆర్థిక వెసులుబాటునిస్తుంది. ధరలు మారకముందే నిర్ణయం తీసుకుంటే పాత రేట్ల ప్రయోజనాన్ని పొందవచ్చు.

# నష్టాలు పూడ్చుకోవడానికి మైక్రోసాఫ్ట్ కొత్త ఎత్తుగడ

### ఉద్యోగులను తొలగించలేక

### స్వచ్ఛంద పదవీ విరమణ అమల్లోకి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు టెక్ ప్రపంచాన్ని కుదిపేస్తున్నాయి. ఈ క్రమంలో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తన చరిత్రలోనే మొట్టమొదటిసారిగా భారీ స్థాయిలో స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఉద్యోగులను తొలగించే ప్రక్రియకు భిన్నంగా, గౌరవప్రదమైన నిష్క్రమణకు అవకాశం కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా లాభనష్టాల బేరీజు వేసుకుని ఉద్యోగులను అకస్మాత్తుగా తొలగించే పద్ధతికి భిన్నంగా, మైక్రోసాఫ్ట్ తన సుదీర్ఘకాలపు ఉద్యోగులకు గౌరవప్రదమైన రీతిలో సంస్థ నుండి నిష్క్రమించే అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ నిర్ణయం ద్వారా అమెరికాలోని సంస్థ యొక్క మొత్తం వర్క్‌ఫోర్స్‌లో సుమారు 7 శాతం మంది, అంటే దాదాపు 8,750 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా పదవీ విరమణ పొందే అవకాశం ఉంది. జూన్ 2025 నాటికి అమెరికాలో మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల సంఖ్య లక్షా పాతిక వేలకు చేరుకోవడంతో, సంస్థ తన వ్యయాలను తగ్గించుకోవడానికి ఈ మార్గాన్ని ఎంచుకుంది. ఈ పథకానికి అర్హత సాధించడం కోసం ఒక




ప్రత్యేకమైన '70 మార్కు' సూత్రాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం, ఒక ఉద్యోగి వయస్సు, మైక్రోసాఫ్ట్‌లో వారు పనిచేసిన సంవత్సరాల సంఖ్యను కలిపితే వచ్చే మొత్తం 70 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. ఉదాహరణకు, 55 ఏళ్ల వయస్సు ఉండి 15 ఏళ్ల సర్వీసు ఉన్నవారు దీనికి అర్హులవుతారు. అయితే, ఈ అవకాశం కేవలం సీనియర్ డైరెక్టర్ స్థాయి, అంతకంటే తక్కువ హోదాలో ఉన్నవారికి మాత్రమే పరిమితం చేయబడింది. సంస్థలోని అతి ముఖ్యమైన సీనియర్ ఎగ్జిక్యూటివ్ పదవులు, సేల్స్ ప్రోత్సాహక పథకాల పరిధిలో ఉన్నవారిని ఈ ప్రక్రియ నుండి మినహాయించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమీ కోల్‌మన్ తన మెమోలో పేర్కొన్నట్లుగా, ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ఉద్యోగులు మైక్రోసాఫ్ట్ ఇచ్చే ఉదారమైన ఆర్థిక మద్దతుతో తమ భవిష్యత్తు ప్రణాళికలను తమకు నచ్చిన విధంగా రూపొందించుకోవచ్చు. ాశీషవతీవఀ దీఎ ాశ్రీంశీ మైక్రోసాఫ్ట్ 'బైఅవుట్' ఆఫర్: ఉద్యోగం వదిలేస్తే డబ్బులు.. అసలు ఏంటి ఈ స్కీమ్? మైక్రోసాఫ్ట్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పెరుగుతున్న పెట్టుబడులు, ఆశించిన స్థాయిలో రాని ఆదాయం. మైక్రోసాఫ్ట్ తన ప్రతిష్టాత్మక సేవలైన '365 కోపైలట్' కోసం భారీగా ఖర్చు చేస్తోంది. అయినప్పటికీ, దాని మొత్తం 45 కోట్ల మంది కస్టమర్లలో కేవలం 3 శాతం మంది మాత్రమే ప్రస్తుతం ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కోసం మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు పెడుతోంది. జపాన్‌లో ఏఐ కోసం నాలుగేళ్లలో 10 బిలియన్ డాలర్లు కేటాయించడమే కాకుండా, తాజాగా ఆస్ట్రేలియాలో ఏఐ క్లౌడ్ మౌలిక సదుపాయాల కోసం 18 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. ఇది ఆ దేశంలో మైక్రోసాఫ్ట్ చేసిన అతిపెద్ద పెట్టుబడిగా నిలిచింది.

## ఇండియాలో ఫ్రీగా వాడుతున్న ఈ 5 ఫీచర్లు



విదేశాల్లో చాలా కాస్ట్లీ అని తెలుసా మనం రోజూ వాడే చాలా సేవలు ప్రపంచవ్యాప్తంగా ఒకేలా ఉంటాయని మనం అనుకుంటాం. ఒక దేశంలో ఏదైనా సర్వీస్ కోసం డబ్బులు కడుతున్నారంటే, మిగతా చోట్ల కూడా అలాగే ఉంటుందని భావిస్తాం. కానీ ఇండియా , అమెరికా మధ్య ఉన్న ఈ వ్యత్యాసాలను గమనిస్తే ఆ ఆలోచన పూర్తిగా మారిపోతుంది. భారతీయులకు సహజంగా లభించే ఎన్నో సేవలకు అమెరికన్లు ప్రతి నెలా భారీగా సొమ్ము చెల్లిస్తుంటారు. యూపీఐ – భారతీయ అద్భుతం ముందుగా డబ్బులు పంపే విధానం గురించి మాట్లాడుకుంటే.. ఇండియాలో ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్స్ ద్వారా క్షణాల్లో డబ్బులు పంపుతాం. దీనికి రూపాయి కూడా అదనపు ఛార్జీ ఉండదు. కానీ అమెరికాలో పరిస్థితి వేరు. అక్కడ వెన్మో లేదా జెల్లే వంటి యాప్స్ వాడినా, ఇన్‌స్టంట్ ట్రాన్స్‌ఫర్ కావాలంటే ఒక్కోసారి ఫీజు కట్టాల్సి ఉంటుంది. అంతేకాదు, అక్కడ బ్యాంక్ అకౌంట్ మెయింటెనెన్స్ కోసం కూడా ప్రతి నెలా కొంత మొత్తం చెల్లించాల్సి రావడం మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది. మన దగ్గర జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ , ఉచిత డిజిటల్ పేమెంట్స్ ఒక విప్లవం అనే చెప్పాలి. మొబైల్ డేటా , కాల్స్ ఇండియాలో లభించే మొబైల్ ప్లాన్స్ ప్రపంచంలోనే అత్యంత చౌకైనవి. తక్కువ ధరకే అన్‌లిమిటెడ్ కాల్స్, ఎస్ఎంఎస్ , ప్రతిరోజూ డేటా లభిస్తుంది. అదే అమెరికాలో ఇలాంటి సేవలు కావాలంటే భారీగా ఖర్చు చేయాలి. అక్కడ చాలా వరకు బేసిక్ ఫీచర్లు కూడా ప్రీమియం ప్యాకేజీల రూపంలో అమ్ముతుంటారు. మన దగ్గర లభించే ఈ "ఆల్-ఇన్-వన్" సౌలభ్యం వారికి ఒక కల. మిస్డ్ కాల్ సంస్కృతి మరో ఆసక్తికరమైన విషయం "మిస్డ్ కాల్". మన దేశంలో ఇది ఒక సైగ లాంటిది. అవతలి వ్యక్తికి ఫోన్ చేయమని చెప్పడానికి లేదా డెలివరీ బాయ్‌కు సిగ్నల్ ఇవ్వడానికి మనం మిస్డ్ కాల్ ఇస్తాం. దీనికి పైసా ఖర్చు ఉండదు. కానీ అమెరికాలో ఇలాంటి ప్రతి చిన్న అవసరానికి మెసేజ్ లేదా వాయిస్ మెయిల్ సబ్‌స్క్రిప్షన్లు వాడుతుంటారు. ఇక్కడ సిస్టమ్స్ అన్నీ సామాన్యుడికి అందుబాటులో ఉండేలా రూపొందించబడ్డాయి. సదుపాయాలు , సబ్‌స్క్రిప్షన్లు అమెరికాలో క్లౌడ్ స్టోరేజ్ కావాలన్నా, యాడ్-ఫ్రీ మ్యూజిక్ వినాలన్నా, లేదా ఫాస్ట్ కస్టమర్ సపోర్ట్ కావాలన్నా ఏదో ఒక మంత్లీ ప్లాన్ తీసుకోవాలి. కానీ ఇండియాలో ప్రభుత్వ , ప్రైవేట్ సేవలు చాలా వరకు సామాన్యుడికి భారం కాకుండా డిజైన్ చేయబడ్డాయి. ఉదాహరణకు రైల్వే టికెట్ బుకింగ్ లేదా ఇతర ప్రభుత్వ సేవలను మనం అతి తక్కువ ఖర్చుతో మొబైల్ యాప్స్ ద్వారా పొందుతున్నాం. అమెరికాలో ఇలాంటి వాటికి తరచుగా థర్డ్ పార్టీ సర్వీస్ ఫీజులు తోడవుతాయి. నిజానికి ఇది కేవలం డబ్బు ఆదా చేయడం గురించి మాత్రమే కాదు, ఒక దేశం తన ప్రజలకు సేవలను ఎంత సులభంగా అందిస్తుందనే దానిపై ఆధారపడి ఉంటుంది. మన దగ్గర టెక్నాలజీ అనేది విలాసం కాదు, అది ఒక అవసరం. అందుకే మన సిస్టమ్స్ అన్నీ ఫ్రిక్షన్ లేకుండా, తక్కువ ఖర్చుతో, సబ్‌స్క్రిప్షన్స్ లేకుండా పని చేస్తాయి. అమెరికాలో ఏదైతే ప్రీమియం ఫీచర్‌గా అమ్ముతారో, అది మనకు ఇక్కడ సాధారణ జీవనశైలిలో భాగం. ఈ వ్యత్యాసాన్ని గమనించినప్పుడు భారతీయ డిజిటల్ వ్యవస్థ ఎంత శక్తివంతమైనదో మనకు అర్థమవుతుంది. అందుకే భారతీయులు అనుభవిస్తున్న ఈ డిజిటల్ స్వేచ్ఛ నిజంగా గర్వించదగ్గ విషయం.

## ఆఫర్ 80 లక్షలు.. చేతికి వచ్చేది 40..లక్షలు..

### మిగతాది ఏమైందో తెలిస్తే నవ్వు ఆపుకోలేరు!



సాధారణంగా ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు కోట్లల్లో ప్యాకేజీలు రావడం మనం చూస్తుంటాం. రీసెంట్ గా ఒక ఆఫ్రికన్ కంపెనీ ఐఐఎం కలకత్తా విద్యార్థులకు రూ. 80 లక్షల భారీ వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసింది. వినడానికి ఇది ఎంతో గొప్పగా అనిపించినా దాని వెనుక ఉన్న అసలు ట్విస్ట్ తెలిస్తే మాత్రం ఎవరైనా అవాక్కవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ స్టోరీ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.అసలు విషయం ఏంటంటేపాపులర్ పాడ్‌కాస్టర్ కుశాల్ లోధా.. ప్రముఖ ఎంట్రప్రెన్యూర్ అమన్ దత్తర్వాల్‌తో జరిపిన సంభాషణలో ఈ విషయాన్ని బయటపెట్టారు. ఐఐఎం కలకత్తా ప్లేస్‌మెంట్స్ సమయంలో ఒక ఆఫ్రికన్ కంపెనీ రూ. 80 లక్షల సీటీసీ ఆఫర్ చేసింది. అయితే, ఆ 80 లక్షల్లో కేవలం 40 లక్షలు మాత్రమే ఫిక్స్‌డ్ శాలరీ అని, మిగిలిన 40 లక్షలు 'కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్' కోసం కేటాయించారని ఆయన చెప్పారు. అంటే ఒకవేళ సదరు ఉద్యోగిని ఎవరైనా కిడ్నాప్ చేస్తే, ఆ డబ్బును విమోచన క్రయధనం కింద చెల్లించడానికి కంపెనీ ముందే పక్కన పెడుతుందన్నమాట!సీటీసీ వర్సెస్ ఇన్ హ్యాండ్ శాలరీచాలా కంపెనీలు తమ ప్యాకేజీని పేపర్ మీద చాలా ఎక్కువగా చూపిస్తాయి. దీన్నే 'సీటీసీ' లేదా కాస్ట్ టు కంపెనీ అంటారు. కానీ, చేతికి వచ్చే సరికి ఆ మొత్తం సగానికి తగ్గిపోతుంటుంది. ఈ కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్ వ్యవహారంపై కుశాల్ లోధా స్పందిస్తూ.. "ఇదొక రకమైన స్కామ్ లాంటిదే. ఆ దేశాల్లో కిడ్నాప్‌లు చాలా కామన్ కాబట్టి కంపెనీలు ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటాయి. కానీ దాన్ని కూడా శాలరీ ప్యాకేజీలో కలపడమే విడ్డూరం" అని పేర్కొన్నారు.నెటిజన్ల ఫన్నీ రియాక్షన్స్ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "అట్లీస్ట్ వాళ్ళ దేశంలో న్యాయవ్యవస్థ బాలేదని నిజాయితీగా ఒప్పుకున్నారు" అని ఒకరు కామెంట్ చేయగా, మరొకరు "మరి కిడ్నాపర్లు 41 లక్షలు డిమాండ్ చేస్తే.. ఆ అదనపు లక్షను వచ్చే ఏడాది శాలరీలో క్లెయిమ్ చేసుకోవచ్చా" అంటూ జోకులు పేలుస్తున్నారు. మరికొందరైతే "మన ఫ్రెండ్స్ తోనే కిడ్నాప్ చేయించుకుని, ఆ 40 లక్షలు కొట్టేయొచ్చు కదా" అంటూ ఫన్నీ సలహాలు ఇస్తున్నారు.టోలారం గ్రూప్ పేరు ప్రముఖంగా వినిపిస్తోందిఈ వింత ఆఫర్ ఇచ్చిన కంపెనీ 'టోలారం గ్రూప్' అయి ఉండొచ్చని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. కేవలం ఐఐఎం మాత్రమే కాకుండా, కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా ఈ కంపెనీ ఇలాంటి వింతైన ప్యాకేజీ స్ట్రక్చర్ ను ఫాలో అవుతుందని నెటిజన్లు చెబుతున్నారు. ఏది ఏమైనా, ఉద్యోగంలో చేరే ముందు కేవలం పెద్ద అంకెలను చూసి మోసపోకుండా, ఇన్ హ్యాండ్ శాలరీ ఎంతో తెలుసుకోవడం చాలా ముఖ్యం అని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం




హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు.ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.

## అది స్త్రీకి దేవుడు ఇచ్చిన హక్కు



'పిల్లల్ని కనడానికి పెళ్లే అవసరం లేదు. ఒక ప్రాణానికి జన్మనివ్వాలనే కోరికను సామాజిక హోదాతో ముడిపెట్టాల్సిన అవసరం లేదు' అంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చేసింది సహజనటి నిత్యామీనన్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి ఆమె మాట్లాడిన మాటలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. 'నేను పెళ్లికి వ్యతిరేకం కాదు. కానీ కొందరు పెళ్లి లేనిదే జీవితమే వ్యర్థం అన్నట్టు మాట్లాడుతుంటారు. వారికి నేను వ్యతిరేకం. మరో జీవికి జన్మనివ్వడం అనేది జన్మతహః స్త్రీకి భగవంతుడిచ్చిన హక్కు. దానికి పెళ్లితో ప్రమేయం లేదు. తల్లి కావాలనుకోవడం పూర్తిగా వ్యక్తిగత నిర్ణయం' అని పేర్కొన్నది నిత్యామీనన్.


## పోలీస్‌ఆఫీసర్ తిరుపతి తడాఖా



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రలుగా రూపొందుతున్న థ్రిల్లర్ మూవీ 'కామాఖ్య'. అభినయ కృష్ణ దర్శకుడు. వడ్డేపల్లి శ్రీవాణీనాథ్ర, యశ్వంత్ రాజ్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో సముద్రఖని 'తిరుపతి' అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోలీస్ ఆఫీసర్ తిరుపతిగా అద్భుతమైన స్క్రీన్ ప్రెజన్స్‌తో సముద్రఖనిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రమేశ్ కుశేందర్‌రెడ్డి, సంగీతం: గ్యాని, నిర్మాణం: మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రై.లిమిటెడ్.

## మంగాపురం బాలు

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని తెరంగేట్రం చేస్తున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. డా.మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. రషా తడానీ కథానాయిక. ఆర్‌ఎక్స్ 100, మంగళవారం చిత్రాల ఫేం అజయ్ భూపతి దర్శకత్వంలో పి.కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అగ్రనిర్మాత సి.అశ్వనీదత్ సమర్పకుడు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో యాక్టర్ బ్రహ్మాజీ 'బాలు' అనే ఓ కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. మైక్ పట్టుకొని హ్యాపీ వైబ్‌లో కనిపిస్తున్న బ్రహ్మాజీని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఇందులో ఆయన పోషిస్తున్న బాలు పాత్ర ప్రేక్షకుల్ని పక్కాగా ఎంటర్‌టైన్ చేస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈచిత్రానికి కెమెరా: జయకృష్ణ ఐఎస్‌సీ, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: చందమామ కథలు



## ఊహాకందని కలయిక?

'అఖండ 2' తర్వాత బోయపాటి శ్రీను ఏ హీరోతో సినిమా చేస్తారు? అనేది ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. బన్నీతో బోయపాటి సినిమా ఉంటుందనే వార్త కూడా మీడియా సర్కిల్స్‌లో వినిపించింది. అయితే.. బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమాతో బిజీగా ఉన్నారు. వచ్చే ఏడాది దాకా ఆయన దొరకడం కష్టం. మిగతా స్టార్ హీరోలు కూడా వారివారి ప్రాజెక్టులతో బిజీబిజీగా ఉన్నారు. దాంతో బోయపాటి తన నెక్ట్స్ సినిమాను ఎవరితో చేస్తారు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా, తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన కోలీవుడ్ హీరో కార్తీతో బోయపాటి సినిమా చేయనున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ఓ వార్త వెలుగు చూసింది. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఎంటర్‌టైనర్లను ఎక్కువగా చేసే కార్తీ.. బోయపాటి సినిమా చేస్తే అది నిజంగా ఆడియన్స్‌కి సర్‌ప్రైజే. కార్తీ కూడా ఓ కొత్త ప్రయత్నం చేసినట్టే. మరి ఈ వార్తలో నిజం ఎంత ఉందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



## లెజెండరీ సింగర్ బయోపిక్‌లో?

ప్రస్తుతం రుక్మిణీ వసంత్‌కి మహర్దశ నడుస్తున్నది. పానిండియా బ్లాక్‌బస్టర్ 'కాంతార 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నది ఈ కన్నడ కస్తూరి. ప్రస్తుతం 'ఎన్టీఆర్‌నీల్' చిత్రంలో కథానాయికగా నటిస్తూ బిజీగా ఉన్నది. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామకు మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఇన్‌సైడ్ టాక్. వివరాల్లోకెళ్తే.. మహాగాయని ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్ తెరకెక్కించేందుకు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సన్నాహాలు చేసుకుంటున్న విషయం విదితమే. ఇందులో సుబ్బులక్ష్మి పాత్రను సాయిపల్లవి పోషిస్తున్నదని వార్తలు కూడా వచ్చాయి. అయితే.. తాజా సమాచారం ప్రకారం సాయిపల్లవి స్థానాన్ని రుక్మిణీవసంత్ రీప్లేస్ చేసిందట. సూపర్‌స్టార్‌డమ్ ఉన్న సాయిపల్లవి కంటే, ఎలాంటి ఇమేజ్ లేని రుక్మిణీ వసంత్ అయితే.. ఆ పాత్రకు సరైన న్యాయం జరుగుతుందని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి భావించారట. అందుకే.. ఆ పాత్ర కోసం ఇటీవలే రుక్మిణీ వసంత్‌ని ఆయన కలిసినట్టు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై అధికారికంగా క్లారిటీ ఇంకా రావాల్సివుంది.



## అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న సామాన్యుడి కథ



'దర్శకుడు విఘ్నేష్‌రాజా గొప్ప సినిమా తీశాడు. అతని పేరు భవిష్యత్‌లో బాగా వింటారు. అసాధారణ పరిస్థితుల్లో చిక్కుకున్న ఓ సామాన్యుడి కథ ఇది. నిర్మాత సపోర్ట్ వల్లే సినిమా బాగా వచ్చింది. నమిత ప్రతిభ గల నటి. కెమెరా ముందు విశ్వరూపం చూపించింది. మంచి నటీనటులు ఇందులో భాగమయ్యారు. జీవి ప్రకాశ్ అద్భుతమైన పాటలు ఇచ్చాడు. గ్లోబల్‌గా నచ్చే కాన్సెప్ట్ ఇది. ఏప్రిల్ 30న వస్తుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి ' అని తమిళ అగ్ర నటుడు ధనుష్ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'కర'. మమితాబైజు కథానాయిక. విఘ్నేష్ రాజా దర్శకుడు. ఐషరీ కె.గణేశ్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మాట్లాడారు. అతిథిగా విచ్చేసిన సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ 'గొప్ప టీమ్ పనిచేసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని నా నమ్మకం. నటుడిగా నాకు ధనుష్ ఆదర్శం. ఈ సినిమాలో ఆయన అద్భుతంగా నటించినట్టు ట్రైలర్ చెబుతున్నది. అందరితోపాటు నేనూ ఈ సినిమాకోసం ఎదురుచూస్తున్నా. ఆల్‌ది బెస్ట్ 'కర' టీమ్' అని సాయిదుర్గతేజ్ అన్నారు. కె.ఎస్.రవికుమార్, కుష్మిత గణేశ్ తదితర చిత్రబృందంతోపాటు దర్శకులు వెంకీ అట్లూరి, బుచ్చిబాబు సానా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy,Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.